







మన సంస్కృతే.. మా సందేశం



పసివారి పండుగ

ఆర్ట్స్ కళాశాల వేదికగా అనంత బాలోత్సవం

శాస్త్రీయ, సాంస్కృతిక అంశాలను మేళవించి.. వినోదాత్మకంగా విజ్ఞానాన్ని పంచే అనంత బాలోత్సవం సోమవారం మొదలైంది. అనంతపురం ఆర్ట్స్ కళాశాల ఎగ్జిబిషన్ మైదానం ఈ మూడు రోజుల వేడులకు వేదికైంది. జిల్లా నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో విద్యార్థులు ఇందులో భాగమయ్యారు. ఆటపాటలతో అలరించారు. సైన్స్‌ఫేర్, నృత్య ప్రదర్శనలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. బాలోత్సవ కమిటీ అధ్యక్షులు కేఎం షమీమ్ షఫివుల్లా పతాకావిష్కరణ చేసి నాలుగో బాలోత్సవాలను ప్రారంభించారు. విద్యార్థులలో సృజనను వెలికితీసేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఉపయోగపడతాయని ఆమె అన్నారు. గెలుపోటములతో నిమిత్తం లేకుండా పోటీలలో పాల్గొనాలని చిన్నారులకు సూచించారు.

● బాలోత్సవాల ఆవరణకు భారతరత్న మాజీ ప్రధాని పీవీ నరసింహారావు పేరు పెట్టారు. ప్రధాన వేదికకు భారత రత్న, వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథన్ పేరు పెట్టారు. ఇతర వేదికలకు షేక్ నాజర్, జూపల్లి ప్రేమ్‌చంద్ పేర్లు పెట్టారు. మొదటి రోజు వ్యాస, కవిత, కథా రచనలు, క్విజ్, మెమరీ టెస్టు తదితర పోటీల్లో సుమారు 1600 మంది విద్యార్థులు పాల్గొన్నారు. జానపదం, కూచిపూడి, భరతనాట్యం, నాటక ప్రదర్శనలతో బాలలు ఆకట్టుకున్నారు. చిన్నారులకు సాయంత్రం ప్రశంసా పత్రాలను అందజేశారు.

● విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు యేటా బాలోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని కేంద్ర సాహిత్య అకాడమీ సాధారణ మండలి సభ్యుడు ఆచార్య రాచపాలెం చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. విద్యార్థులు ప్రశ్నించే తత్వాన్ని అలవాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ దివాకర్‌రెడ్డి, ఆర్డీటీ చైర్మన్ తిప్పేస్వామి, బాలోత్సవ కమిటీ రాష్ట్ర నాయకుడు రామరాజు, నాట్యాచార్యులు సంధ్యామూర్తి, పట్నం శివప్రసాద్, బాలోత్సవ కమిటీ కార్యదర్శి శ్రీనివాసులు, సహాయ కార్యదర్శి సావిత్రి, కోశాధికారి జిలాన్ తదితరులు పాల్గొన్నారు.

- అనంతపురం కల్చరల్



మాట్లాడుతున్న కేఎం షమీమ్ షఫీవుల్లా

రెండు తడులు ఇవ్వండి: రైతులు

ఉరవకొండ, ఫిబ్రవరి12: హంద్రీనీవా కాలువలోని డీ2 డిస్ట్రిబ్యూటరీ పరిధిలో సాగు చేసిన మిరపపంటకు రెండు తడులు నీళ్లు ఇస్తే గట్టెక్కుతామని రైతులు హంద్రీనీవా అధికారులను కోరారు. వారం రోజుల క్రితం డిస్ట్రిబ్యూటరీకి అధికారులు సాగు నీరును బంద్ చేశారు. దీంతో రైతులు మండలంలోని మోపిడి సమీపంలో హంద్రీనీవా కాలువ వద్ద ఆందోళన చేశారు. డిస్ట్రిబ్యూ టరీకి అడ్డంగా వేసిన మట్టిని తొలగించారు. విషయం తెలుసుకు న్న హంద్రీనీవా అధికారులు డిస్ట్రిబ్యూటరీ వద్దకు వెళ్లారు. కాలు వకు నీళ్లు వదలాలని, నింబగల్లు, వ్యాసాపురం రైతులు హెచ్ఎన్ ఎస్ఎస్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. కాలువకు సాగు నీరు బంద్ చేయడం వల్ల నష్టపోతా మన్నారు. పంట పండు దశలో ఉందని, సాగునీరు విడుదల చేసి ఆదుకోవాలని కోరారు.



రైతులతో మాట్లాడుతున్న ఈఈ

నిరుద్యోగులు.. రైతులకు అన్యాయం

హామీలను విస్మరించిన మోదీ.. జగన్
సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ

అనంతపురం విద్య, ఫిబ్రవరి 12: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నిరుద్యోగులను, రైతులకు తీరని అన్యాయం చేసిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ మండిపడ్డారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాలిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన మోదీ.. మోసగించారని అన్నారు. రాష్ట్రంలో 40 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉంటే సీఎం జగన్ కేవలం 6,100 పోస్టులతో డీఎస్సీ ప్రకటించడం దారుణమని అన్నారు. వెంటనే 23 వేల పోస్టులతో డీఎస్సీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. నగరంలోని పార్టీ జిల్లా కార్యాలయంలో రెండు జిల్లాల కార్యదర్శులు జాఫర్, వేమయ్య తదితరులతో కలిసి ఆయన సోమవారం విలేకరులతో మాట్లాడారు. ఏపీ ప్రత్యేక హోదా, విభజన హామీల అమలు, కడప స్టీల్ ఫ్యాక్టరీ.. ఇలా అనేక హామీలు అమలుకు నోచుకోలేదని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ప్రజలు బుద్ధి చెబుతారని అన్నారు. ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లను ఉపయోగించి వైసీపీ ప్రభుత్వం రాష్ట్రంలో ఓట్లను గల్లంతు చేయిస్తోందని ఆరోపించారు. పార్టీ యంత్రాంగాన్ని, ప్రభుత్వాన్ని కాళ్ల కింద తొక్కిపట్టి జగన్ పరిపాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. దొంగ ఓట్ల చేర్పు, మంచి ఓట్ల తొలగింపులో విషయంలో ఎన్నికల కమిషన్ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



మాట్లాడుతున్న రామకృష్ణ



కనగానపల్లి: జయహో బీసీ సభలో పాల్గొన్న వేలాది మంది బీసీలు, పార్టీ నాయకులు

హామీ గుర్తుందా.. ఎమ్మెల్యే గారూ..!

శింగనమల, ఫిబ్రవరి 12: మండలంలోని రాచేపల్లి పంచాయతీ ఆనందరావుపేట గ్రామంలో తాగునీటి సమస్య ఉంది. రెండు నెలల కిందట ఆ గ్రామంలో గడప గడపకూ వైసీపీ కార్యక్రమాన్ని ఎమెల్యే జొన్నలగడ్డల పద్మావతి, ఆమె భర్త ఆలూరు సాంబశివారెడ్డి, సర్పంచ్ రమేష్ నిర్వహించినప్పుడు గ్రామస్థులు ఈ సమస్యపై వారిని నిలదీశారు. సమస్యను వెంటనే పరిష్కరిస్తామని వారు అప్పుడు హామీ ఇచ్చారు. అనంతరం అటువైపు వారు కన్నెత్తి చూడలేదు. పది రోజుల క్రితం తాగునీటి బోర్లు రిపేరీకి రావడంతో ఈ సమస్య మరింత తీవ్రమైంది. బిందెడు నీటి కోసం ఆ గ్రామ ప్రజలు పడరానిపాట్లు పడుతున్నారు. స్థానిక సర్పంచ్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు, పాలకులు ఏ మాత్రం ఈ సమస్యను పట్టించుకోవడం లేదు. విషయం తెలుసుకున్న రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి దండు శ్రీనివాసులు ట్రాక్టర్ ద్వారా తాగునీటిని ఆ గ్రామానికి పంపుతున్నాడు. ట్యాంకు వచ్చినప్పుడు నీటి కోసం జగడాలు జరుగుతున్నాయి. ఇప్పటికైనా పాలకులు స్పందించాలని సీపీఎం మండల కార్యదర్శి భాస్కర్, ఆ గ్రామస్థులు కోరుతున్నారు.



ఆనందరావు పేటలో నీటి కోసం పాట్లు

ఎమ్మెల్యేని తరిమికొట్టేందుకు సిద్ధం

అధికారంలోకి రాగానే అక్రమాలపై విచారణ
మాజీ మంత్రి పరిటాల సునీత
కనగానపల్లిలో జయహో బీసీ



ర్యాలీలో పాల్గొన్న మాజీ మంత్రి పరిటాల సునీత

ధర్మవరం రూరల్, ఫిబ్రవరి 12: రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిని, ఆయన సోదరులను తరిమికొట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి పరిటాల సునీత అన్నారు. కనగానపల్లిలో సోమవారం జయహో బీసీ సభను నిర్వహించారు. అంతకు మునుపు వేలాది మందితో ర్యాలీ నిర్వహించారు. పార్టీ బీసీ సెల్ హిందూపురం పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షుడు రంగయ్య, కనగానపల్లి మండల నాయకుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వేదికపై మాజీ మంత్రి పరిటాల సునీత ప్రసంగించారు. బీసీల ఆత్మగౌరవం కోసమే ఆనాడు ఎన్టీఆర్ టీడీపీని స్థాపించారని, ఆయన ఆశయాలకు అనుగుణంగా పార్టీ అధినేత చంద్రబాబునాయుడు బీసీలకు పెద్దపీట వేశారని అన్నారు. ఎంతోమంది బీసీలను టీడీపీ చట్టసభలకు పంపిందని అన్నారు. 2019 ఎన్నికల్లో బీసీలకు మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వైసీపీ, బీసీలకు చేసిందేమీ లేదని విమర్శించారు. బీసీల కోసం 53 కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, కనీసం కుర్చీ, గది, వాహనం ఇవ్వలేదని అన్నారు. టీడీపీ హయాంలో బీసీలకు వృత్తులవారీగా రుణాలు, పనిముట్లు అందించామని గుర్తు చేశారు. రాప్తాడు నియోజకవర్గంలో బీసీలపై అత్యధికంగా అక్రమ కేసులు పెట్టారని, కనగానపల్లి మండలంలో బీసీలపై దాడులు, కేసులకు అంతే లేకుండా పోయిందని అన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వెళ్లితే వైసీపీ నాయకులకు ఒక విధంగా, టీడీపీ నాయకులకు మరోవిధంగా స్పందన లభిస్తోందని అన్నారు. ఇక్కడున్న ఎస్ఐ, సీఐలు అనేక అవినీతి అక్రమాలకు పాల్పడ్డారని, అందుకే వారు సస్పెండ్ అయ్యారని అన్నారు. వైఎస్ హయాంలో ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు జైలుకు వెళ్లితే, ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి హయాంలో ఎస్ఐలు, సీఐలు సస్పెండ్ అవుతున్నారని ఎద్దేవా చేశారు. ఎంపీడీఓ, తహసీల్దార్ కార్యాలయాల్లో లంచాలు లేకుండా పనులు చేయడం లేదని అన్నారు. అవినీతికి పాల్పడిన అధికారులను ఎక్కడున్నా వదిలేది లేదని, టీడీపీ నాయకులు, కార్యకర్తలను ఇబ్బంది పెట్టిన పోలీసులను, అధికారులను క్షమించేది లేదని అన్నారు. అధికారంలోకి వచ్చాక వారిపై ఖచ్చితంగా విచారణ జరుగుతుందని అన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి అవినీతికి హద్దులేకుండా పోయిందని ధ్వజమెత్తారు. గృహనిర్మాణ శాఖను ఏటీఎంలా వాడుకున్నారని, రాక్రీట్ సంస్థ ద్వారా రూ.200 కోట్లు దోచుకున్నారని ఆరోపించారు. భూదందాలకు పాల్పడ్డారని అన్నారు. వీటన్నింటిపై తాము అధికారంలోకి రాగానే విచారణ జరిపిస్తామని అన్నారు. రామగిరిలో బంగారు గనులు తెరిపించి రెండు మందికి ఉపాధి కల్పించామని, కనగానపల్లి మండలంలో సోలార్‌పార్కు ద్వారా మరో రెండు వేల మందికి ఉపాధికల్పించామని చెబుతున్నారని అది ఎక్కడో చూపించాలని ఎమ్మెల్యేకి సవాలు విసిరారు.

టీడీపీలో చేరిక

కనగానపల్లికి చెందిన వైసీపీ కార్యకర్తలు భోగంలింగమయ్య, భోగం తిరుమలయ్య, పారేశమ్మ, అక్కమ్మ, దేవి, ఈడిగ వెంకటరాముడు తదితరులు మాజీ మంత్రి పరిటాల సునీత సమక్షంలో టీడీపీలో చేరారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి నెట్టెం వెంకటేష్, మండల కన్వీనర్ యాతం పోతలయ్య, ఎంపీటీసీ బిల్లే భాస్కర్ పాల్గొన్నారు.

రేపు రాప్తాడుకు నారా భువనేశ్వరి

ఏర్పాట్లను పరిశీలించిన మాజీ మంత్రి పరిటాల సునీత

ధర్మవరం రూరల్, ఫిబ్రవరి 12: టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఈ నెల 14న రాప్తాడు నియోజకవర్గంలో పర్యటిస్తారు. 'నిజం గెలవాలి' కార్యక్రమంలో భాగంగా ఆమె చంద్రబాబు అరెస్టు సమయంలో చనిపోయినవారి కుటుంబాలను పరామర్శిస్తారు. ఈ నేపథ్యంలో కనగానపల్లి మండలంలోని వేపకుంట గ్రామంలో ఏర్పాట్లను మాజీ మంత్రి పరిటాల సునీత సోమవారం పరిశీలించారు. చంద్రబాబు అరెస్టును జీర్ణించుకోలేక వేపకుంట గ్రామానికి చెందిన బెస్త నారాయణ, గత ఏడాది సెప్టెంబరు 15న మృతిచెందారని సునీత తెలిపారు. రామగిరి మండలం పోలేపల్లి గ్రామానికి చెందిన కొంపల్లి వెంకటరాముడు గత ఏడాది అక్టోబరు 13న మృతిచెందారని, ఆయన పార్టీ యూనిట్ ఇన్‌చార్జిగా ఉండేవారని అన్నారు. ఈ రెండు కుటుంబాలను నారా భువనేశ్వరి పరామర్శించి, ఆర్థిక సాయం అందజేస్తారని తెలిపారు. చంద్రబాబు అక్రమ అరెస్టు నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంతోమంది చనిపోయారని, వారి కుటుంబాల్ని ఆదుకుంటామని ఆరోజే నారా భువనేశ్వరి చెప్పిన విషయాన్ని గుర్తుచేశారు. ఇచ్చిన మాట ప్రకారం బాధిత కుటుంబాలను పరామర్శించి, వారికి ఆర్థిక సాయం చేస్తున్నారని అన్నారు. కార్యకర్తలకు టీడీపీ ఎప్పుడూ అండగా ఉంటుందని అన్నారు..



వేపకుంటలో నారాయణ కుటుంబాన్ని పరామర్శిస్తున్న సునీత

17వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

SRI ANAND HOSPITAL

శ్రీ ఆనంద్ హాస్పిటల్

13-2-128, షిర్డినగర్, RTC బస్టాండ్ దగ్గర, అనంతపురము. అపాయింట్‌మెంట్ కొరకు
Ph: 08554-239494, www.srianandhospital.com

శ్రీ ఆనంద్ హాస్పిటల్

2007 సంవత్సరంలో చిన్న క్లినిక్‌గా ప్రారంభమై అనతికాలంలోనే 2009 సం॥లో శ్రీ ఆనంద్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌గా మారి 2013 సంవత్సరంలో ఆధునిక వసతులతో శ్రీ ఆనంద్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌గా విస్తరించి 17 సంవత్సరాలలో 17 వేలకుపైగా ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసి పేషంట్ల మన్ననలు పొందడం మాకు ఆనందదాయకం. 17 సం॥లుగా మా హాస్పిటల్ పై నమ్మకంతో వస్తున్న జిల్లా ప్రజానీకానికి, మా హాస్పిటల్ అభివృద్ధికి సహకరిస్తున్న మా తోటి డాక్టర్లకు, సిబ్బందికి మా కృతజ్ఞతాభివందనములు.





ఆరోగ్యశ్రీ, EHS, ఆపరేషన్లు ఇన్సూరెన్స్, Cashless పద్ధతిలో చేయబడును.

మోకాళ్లు, కీళ్లమార్పిడి, తుంటి ఎముకల కీళ్ల మార్పిడి ఆపరేషన్లు తక్కువ ధరకే చేయబడును.

డా॥ ఆనంద్, M.B.B.S, M.S., (ortho) Consultant orthopaedic, & Trauma Surgeon

డా॥ ఆశాలత, M.B.B.S., M.D.,

ఎముకలు, కీళ్లు కండరములు నరముల శస్త్ర చికిత్స నిపుణులు.

మా హాస్పిటల్ ప్రత్యేకతలు:
- 24 గం॥లు అత్యవసర యాక్సిడెంట్ కేసులు చూడబడును.
- అధునాతన ఆపరేషన్ థియేటర్,
- ఆర్థోస్కోపి మరియు కీళ్ల మార్పిడి.
- C.arm & ICU సౌకర్యం కలదు.
- ఫిజియోథెరపీ, రిహాబ్లిటేషన్ సౌకర్యం.
- అత్యాధునిక పద్ధతిలో విరిగిన ఎముకలకు ఆపరేషన్ చేయబడును.

24/7 EMERGENCY SERVICE

Emergency Accidental Trauma Care

Ph: 08554-239494, Cell: 9966920653, 6300882019, 9491700099

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
బ్రాంచి ఆఫీస్ : ఎస్.బి.ఐ. బ్యాంక్ ఎదురుగా, కనేకల్ రోడ్, రాయదుర్గం.

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందినది మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణ గ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 09 ఫిబ్రవరి 2024న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం :
1) కురబ గాడి లింగప్ప, తండ్రి : కె. ఈశ్వరప్ప, వయస్సు : 44 సం॥, డి.నెం. 8-1-60, మేడియర్ వీధి, రాయదుర్గం, అనంతపూర్ జిల్లా - 515865. 2) కె. అంబిక, భర్త : కురబ గాడి లింగప్ప, వయస్సు : 42 సం॥, డి.నెం. 8-1-60, మేడియర్ వీధి, రాయదుర్గం, అనంతపూర్ జిల్లా - 515865. 3) నేసరి నాగేంద్ర, తండ్రి : ఎన్.నాగప్ప, వయస్సు : 49 సం॥, డి.నెం. 1/456, బి.సి. కాలనీ, చెట్నేపల్లి, అనంతపూర్ జిల్లా - 515402.	రుణ ఖాతా నెం. RAYD1TF2108300003 ద్వారా రూ. 30,42,936/- (అక్షరాలా ముప్పై లక్షల నలభై రెండు వేల తొమ్మిది వందల ముప్పై ఆరు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది : 24-07-2023. లోన్‌అమౌంట్ : 20,00,000/-

ఆస్తి వివరములు: అనంతపూర్ జిల్లా, రాయదుర్గం సబ్ డిస్ట్రిక్ట్, రాయదుర్గం మున్సిపాలిటీ మరియు గ్రామ అకౌంట్స్ ఎస్.నెం. 265/ఎ2 వద్ద ఎకరా 1.41 సెంట్లు విస్తీర్ణంలోని స్థలము తూర్పు నుండి పడమరకు 60 అ॥, ఉత్తరం నుండి దక్షిణంకు 15 అ॥ మొత్తం 100 చ॥గ॥లు విస్తీర్ణం, నిర్మాణ ప్రాంతం తూర్పు నుండి పడమరకు 300 అ॥, ఉత్తరం నుండి దక్షిణంకు 15 అ॥. మరియు బాత్ రూమ్ తూర్పు నుండి పడమరకు 9 అ॥, ఉత్తరం నుండి దక్షిణంకు 4 అ॥. హద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : రాస్తా, ఉత్తరం : దారి, దక్షిణం : జయన్న & సిద్ధప్ప గారి ఇల్లు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా ఎస్.ఎఫ్.ఎల్. యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత ఎస్.ఎఫ్.ఎల్. యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగా నైనా లావాదేవి జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : రాయదుర్గం
తేది : 09-02-2024

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

SHRIRAM Finance శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

రిజిస్టర్డ్ ఆఫీస్ : శ్రీ టవర్స్, ప్లాట్ నెం. 14ఎ, సౌత్ ఫేస్, ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండి, చెన్నై - 600032
బ్రాంచి ఆఫీస్ : ఎస్.బి.ఐ. బ్యాంక్ ఎదురుగా, కనేకల్ రోడ్, రాయదుర్గం.

లాంఛనముగా స్వాధీనత ప్రకటన

మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో 'శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్' గా పిలువబడేది, ఎన్‌సిఎల్‌టి బెంచ్-II చెన్నై, తేది : 9-11-2022 యొక్క ఉత్తర్వుల ప్రకారం శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌లో విలీనమైనది మరియు శ్రీరామ్ ట్రాన్స్‌పోర్ట్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా మార్చబడినది) మరియు ఆ తర్వాత (30-11-2022 తేది నాటి కార్పోరేట్ ఫైనాన్స్ మంత్రిత్వశాఖ లేఖ ద్వారా) శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్‌గా తిరిగి పేరు పెట్టుటకు ఆమోదం పొందినది మేము కంపెనీల చట్టం, 2013 క్రింద రిజిస్టర్ కంపెనీ అయి ఉన్నాము. మరియు నాన్ బ్యాంకింగ్ ఫైనాన్స్ బ్యాంకింగ్ బిజినెస్‌ను నడుపుటకు ఆర్‌బిఐ వద్ద కూడా రిజిస్టరై ఉన్నాము.

శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్.ఎఫ్.ఎల్) పూర్వపు శ్రీరామ్ సిటీ యూనియన్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఎస్‌సియుఎఫ్) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రికన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (సదరు చట్టం) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 (సదరు రూల్స్) యొక్క రూల్ 3తో చదువుకోవల్సిన సదరు చట్టంలోని సెక్షన్ 13 (12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ సదరు డిమాండ్ నోటీసులలో తెలిపిన మొత్తమును తిరిగి చెల్లించవల్సిందిగా దిగువ తెలిపిన రుణ గ్రహీతలకు డిమాండ్ నోటీసులను జారీ చేశారు. వాటి వివరాలు దిగువ పట్టికలో పేర్కొనబడినవి.

ఋణగ్రహీతలు సదరు మొత్తాన్ని చెల్లించడంలో విఫలమైనారు, కావున ఋణగ్రహీతలు మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుకోవల్సిన సదరు చట్టం యొక్క సెక్షన్ 13 (4) క్రింద తనకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ దిగువ వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 09 ఫిబ్రవరి 2024న లాంఛనాత్మకంగా స్వాధీనం చేసుకోవడమైనది.

ఋణగ్రహీత యొక్క పేరు మరియు చిరునామా	డిమాండ్ నోటీసు ప్రకారం బకాయియున్న మొత్తం :
1) వడ్డె వీరభద్ర, తండ్రి : వడ్డె కొల్లప్ప, వయస్సు : 44 సం॥, డి.నెం. 8-1-39-2, చర్చి దగ్గర, బి.టి.పి. రోడ్డు, రాయదుర్గం, అనంతపూర్ జిల్లా - 515865. 2) వడ్డె లక్ష్మి, భర్త: వడ్డె వీరభద్ర, వయస్సు : 40 సం॥, డి.నెం. 8-1-39-2, చర్చి దగ్గర, బి.టి.పి. రోడ్డు, రాయదుర్గం, అనంతపూర్ జిల్లా - 515865. 3) గొల్ల ఈరన్న, తండ్రి : గొల్ల బుల్లెట్ ఈరన్న, వయస్సు : 48 సం॥, డి.నెం. 8/94, బి.సి. కాలనీ, కె.కె. కుంట, గుమ్మగట్ట, అనంతపూర్ జిల్లా - 515863.	రుణ ఖాతా నెం. RAYD1TF1903290005 ద్వారా రూ. 7,39,882/- (అక్షరాలా ఏడు లక్షల ముప్పై తొమ్మిది వేల ఎనిమిది వందల ఎనభై రెండు రూపాయలు మాత్రమే) చెల్లించాలి. డిమాండ్ నోటీసు తేది : 24-07-2023. లోన్‌అమౌంట్ : 25,00,000/-

ఆస్తి వివరములు: అనంతపూర్ రిజిస్ట్రేషన్ జిల్లా, రాయదుర్గం సబ్ డిస్ట్రిక్ట్, రాయదుర్గం టౌన్ మరియు మున్సిపాలిటీ, చర్చి ఏరియా, పాత వార్డు నెం. 12, అసెస్‌మెంట్ నెం. 2532, కొత్త డి.నెం. 10-2-220, అసెస్‌మెంట్ నెం. 1006008616, సర్కార్ డ్రై సర్వే నెం. 300ఎ1ఎ1బి1ఎ1బి1ఎ1ఎ, మొత్తం విస్తీర్ణం ఎకరా 26.86 సెంట్లు అందలి ఎకరా 0.11 సెంట్లు మరియు అందలి 90 చ॥గ॥ల విస్తీర్ణంలోని స్థలము నందలి నిర్మించిన బిల్డింగ్. హద్దులు : తూర్పు : రోడ్డు, పడమర : కృష్ణవేణి గారి ఇల్లు, ఉత్తరం : ఉదయ్ కుమార్ గారి ఇల్లు, దక్షిణం : పి. శ్రీనాథ్ గారి స్థలము. పై నరిహద్దుల మధ్య స్థలము తూర్పు నుండి పడమరకు 45 అ॥ లేదా 13.66 మీ ॥ మరియు ఉత్తరం నుండి దక్షిణంకు 18 అ॥ లేదా 5.46 మీ ॥. మొత్తం 810 చ॥అ॥లు లేదా 90 చ॥గ॥లమరియు అందలి నిర్మించిన బిల్డింగ్ దానికి చెందిన అన్ని ఫిక్చర్స్ మరియు స్థలముకు చెందిన అన్ని సౌలభ్య హక్కులు.

ఈ నోటీసు ద్వారా సాధారణ ప్రజానీకమంతటికి ఇందుమూలంగా హెచ్చరిక చేయునది ఏమనగా ఎస్.ఎఫ్.ఎల్. యొక్క అధీకృత అధికారి పైన తెలిపిన స్థిరాస్తి చట్టబద్ధ లాంఛనాత్మకంగా స్వాధీన చేపట్టినందున, ఈ నోటీసు అందిన తర్వాత ఎస్.ఎఫ్.ఎల్. యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, ఋణగ్రహీతలు లేదా ఎవరేని వ్యక్తి ఈ నోటీసులో పైన తెలిపిన ఏదేని సెక్యూర్డ్ ఆస్తిని అమ్మకం, లీజు లేదా మరేవిధంగా నైనా లావాదేవి జరపడం ద్వారా బదిలీ చేయడం / అన్యాక్రాంతం చేయరాదు.

ప్రదేశం : రాయదుర్గం
తేది : 09-02-2024

అధీకృత అధికారి
శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్

టీడీపీతోనే బీసీల అభివృద్ధి

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు
కాదలూరులో జయహో బీసీ సదస్సు
వైసీపీ నుంచి టీడీపీలోకి భారీగా చేరికలు


కాదలూరు: జయహో బీసీ సదస్సులో మాట్లాడుతున్న కాలవ శ్రీనివాసులు

డీ.హీరేహాళ్, ఫిబ్రవరి 12: బీసీల అభ్యున్నతికి అహర్నిశలు పాటుపడేది ఒక్క తెలుగుదేశం పార్టీనే అని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. మండలంలోని కాదలూరు గ్రామంలో జయహో బీసీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి బీసీలు వెన్నెముక అన్నారు. టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలకు తగిన గుర్తింపు టీడీపీనే ఇచ్చిందన్నారు. అందుకు ఉదాహరణే తానేనని తెలిపారు. టీడీపీ హయాంలో బీసీలకు జరిగిన మేలుతో పాటు ప్రస్తుతం బీసీలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని సూచించారు. రాయదుర్గం వైసీపీ ఇన్‌చార్జ్‌గా ఉన్న మెట్టు గోవిందరెడ్డి ఒకసారి ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా, ఏపీఐఐసీ చైర్మన్‌గా పదవులు చేపట్టినా నియోజకవర్గానికి చేసిన మేలు ఏదీ లేదన్నారు. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు బీసీలకు స్వయం ఉపాధిరుణాలు, చేతివృత్తులకు ఆదరణ పథకం కింద రాయితీపై పరికరాలు అందించినట్లు గుర్తు చేశారు. బీసీలు బలహీనులు కాదని, బలవంతులన్నదే తమ పార్టీ సిద్ధాంతమని కాలవ శ్రీనివాసులు అన్నారు. జగన్‌ను ఇంటికి సాగనంపడానికి బీసీలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జనసేన రాయదుర్గం ఇన్‌చార్జ్ మంజునాథ్‌గౌడ్, టీడీపీ బీసీ విభాగపు అధ్యక్షుడు ఆవుల కిష్టయ్య, గంజే నాగరాజు, చౌడయ్య, శివబాల, హనుమంతరెడ్డి, మోహన్‌రెడ్డి, పుష్పావతి, ఎంపీటీసీలు గంగాధర, మల్లికార్జున పాల్గొన్నారు.

టీడీపీలోకి భారీగా చేరికలు

రాయదుర్గం: తెలుగుదేశం పార్టీలోకి వైసీపీకి చెందిన కుటుంబాలు పెద్ద ఎత్తున చేరుతున్నాయి. మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు నివాసంలో సోమవారం రాయదుర్గం పట్టణానికి చెందిన ఫరూక్, జమీర్, సాధిక్, సన్నావుల్లా, అబ్దుల్లా, వసీం, తయ్యాబ్‌లతో పాటు 25 కుటుంబాలు పార్టీలో చేరాయి. రాయదుర్గం మండలంలోని గోపాల్, కొల్లప్ప, దుర్గప్ప, మల్లికార్జునతో పాటు 23 కుటుంబాలు వైసీపీని వీడి టీడీపీలో చేరాయి. డీ.హీరేహాళ్ మండలం హడగలి గ్రామానికి చెందిన మల్లికార్జున, సిద్ధప్ప, చంద్రప్పలతో పాటు 29 కుటుంబాలు టీడీపీలో చేరాయి. పార్టీలో చేరిన వీరికి కాలవ శ్రీనివాసులు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు హనుమంతరెడ్డి, హనుమంతు, కాదలూరు మోహన్‌రెడ్డి, పప్పులబట్టి తిప్పేస్వామి, మొండి మల్లికార్జున, బంగి శంకర్, వన్నూరుస్వామి తదితరులు పాల్గొన్నారు.


రాయదుర్గం మండలంలోని మల్కాపురం గ్రామానికి చెందిన వైసీపీ కార్యకర్తలను టీడీపీలోకి ఆహ్వానిస్తున్న కాలవ శ్రీనివాసులు

టీడీపీ పాలనలో పేదలకు వరం సీఎం సహాయనిధి

రాయదుర్గం: టీడీపీ పాలనలో ముఖ్యమంత్రి సహాయనిధిని పేదలకు ఒక వరంగా మార్చి వందలాదిమందికి ఉపయోగపడ్డామని మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు పేర్కొన్నారు. తన 50 వారాల సెల్ఫీ చాలెంజీలో భాగంగా టీడీపీ హయాంలో సీఎం సహాయనిధి ద్వారా ఉపశమనం పొందిన లబ్ధిదారులతో సోమవారం ఆయన 44వ సెల్ఫీ దిగారు. నిరుపేద, మధ్యతరగతి కుటుంబాల వారు ఆర్థిక స్థోమతకు మించి ఆపరేషన్లు, మెరుగైన చికిత్సలు పొందడానికి లక్షలాది రూపాయలు ఖర్చు చేసుకున్న సందర్భాల్లో వారిని ఆర్థికంగా ఆదుకున్నామన్నారు. గుండె, ఊపిరితిత్తులు, క్యాన్సర్ వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి ఆధునిక చికిత్స కోసం పెద్ద మొత్తాలను ప్రభుత్వం నుండి నేరుగా ఆయా ఆసుపత్రులకు మంజూరు చేయించామన్నారు. రాయదుర్గం నియోజకవర్గంలోని బాధితులకు తన హయాంలో సీఎం రిలీఫ్‌ఫండ్ ద్వారా రూ. 6.24 కోట్ల ఆర్థిక సహాయం అందించామన్నారు. గుండెజబ్బులతో బాధపడుతున్న చిన్నారులకు కార్పొరేట్ ఆసుపత్రుల్లో ఆపరేషన్లు చేయించామన్నారు. ముఖ్యమంత్రి జగన్ రాయదుర్గం నియోజకవర్గంలో ఎంతమందిని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆదుకున్నాడో చెప్పాలన్నారు.

జగన్ పాలనలో అన్నివర్గాలకు నష్టమే

- మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడు


మహిళలతో మాట్లాడుతున్న జితేంద్ర గౌడు

గుంతకల్లు, ఫిబ్రవరి 12: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పాలనలో నష్టపోని వర్గమంటూ ఏదీ లేదని మాజీ ఎమ్మెల్యే జితేంద్రగౌడు పేర్కొన్నారు. పట్టణంలోని 17వ వార్డులో భవిష్యత్తుకు గ్యారెంటీ ప్రచార కార్యక్రమాన్ని సోమవారం ఉదయం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు మహిళలకు ప్రచార పత్రాలను అందజేసి చంద్రబాబు హామీలను వివరించారు. ప్రభుత్వ వైఫల్యాలను విశదీకరించారు. జగన్ అనుభవలేమి, బాధ్యతారాహిత్యం, అవినీతి కారణంగా రాష్ట్రంలోని ప్రతివర్గమూ నష్టపోయిందని తెలిపారు. చార్జీలను పెంచి పేద, మధ్యతరగతి ప్రజలకు పూటగడవని దుస్థితి కల్పించాడన్నారు. ఉద్యోగ ఉపాధి అవకాశాలు లేకుండాచేసి యువతను నిరుద్యోగులుగా మార్చాడన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసం టీడీపీకి ఓటువేసి చంద్రబాబు నాయుడును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి పవన్‌కుమార్ గౌడు, అనిల్ కుమార్ గౌడు, నాయకులు గుడిపాటి ఆంజనేయులు, తలారి మస్తానప్ప, శివన్న, బండి లక్ష్మీదేవి, రామన్న చౌదరి, ఆటోఖాజా, జగన్నాథ్, మునయ్య చిప్పగిరి ప్రతాప్ పాల్గొన్నారు.

డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల

అనంతపురం విద్య, ఫిబ్రవరి 12: రాష్ట్ర ప్రభుత్వం ఎట్టకేలకు సోమవారం డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ మేరకు జీవో నెంబర్ 12 విడుదల చేశారు. ఉమ్మడి జిల్లాలో 386 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఎస్‌జీటీ పోస్టులు 107 కాగా, అందులో పాఠశాల విద్యాశాఖ యాజమాన్యంలో 106 పోస్టులు, ట్రైబల్‌లో 1, స్కూల్ అసిస్టెంట్స్ 164 పోస్టులు కాగా విద్యాశాఖలో 161 పోస్టులు, ట్రైబల్‌లో 2, ఏపీటీడబ్ల్యుఆర్ఐ ఈఎస్‌లో 1 పోస్టు, టీజీటీ పోస్టులు 115 కాగా ఏపీ మోడల్ స్కూల్స్‌లో 29, బీసీ వెల్ఫేర్‌లో 13, ఏపీఎస్‌డబ్ల్యుఆర్ఐఈఎస్‌లో 25 పోస్టులు, ఏపీటీడబ్ల్యుఆర్ఐఈఎస్‌లో 39, ఏపీఆర్ఈఐఎస్‌లో 9 పోస్టులు భర్తీ చేయనున్నారు.

స్కూల్ అసిస్టెంట్ (ఎస్ఏ) పోస్టులు ఇలా...

తెలుగు 11, హిందీ 27, ఇంగ్లిష్ 53, గణితం 21, ఫిజికల్ సైన్స్ 12, బయాలజీ 6, సోషియల్ 5, ఫిజికల్ ఎడ్యుకేషన్ 26 పోస్టులను భర్తీ చేయనున్నారు. ఈ పోస్టులన్నీ స్కూల్ ఎడ్యుకేషన్ యాజమాన్యంలోనే భర్తీ చేయనున్నారు. వీటికితోడు విద్యాశాఖ యాజమాన్యం కింద ఎస్‌జీటీలు 106 పోస్టులు భర్తీ చేయనున్నారు. మొత్తంగా 267 పోస్టులు విద్యాశాఖ యాజమాన్యం కింద భర్తీచేయనుండగా, మిగిలిన 119 పోస్టులు ఇతర యాజమాన్యాల కింద భర్తీ చేయనున్నారు. ఈనెల 22వ తేదీ వరకూ దరఖాస్తులను స్వీకరించనున్నారు. మార్చి 15వ తేదీ నుంచి 30వ తేదీ వరకూ పరీక్షలు నిర్వహించనున్నారు.

నేడు డయల్ యువర్ ఆర్టీసీ డీఎం

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 12: ఏపీఎస్ ఆర్టీసీ అనంతపురం డిపో ఆధ్వర్యంలో మంగళవారం డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డీఎం నాగభూపాల్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆర్టీసీ ప్రయాణికులు తమ సందేహాలు, ఫిర్యాదులను మంగళవారం సాయంత్రం 4 - 5 గంటల మధ్య 08554 248553 లేదా 99592 25853 నెంబర్‌కు ఫోన్ చేసి తెలపాలని సూచించారు.

మళ్లీ 'శ్రీరామిరెడ్డి' కార్మికుల సమ్మె



పంప్ హౌస్ దగ్గర నిరసన తెలుపుతున్న కార్మికులు

కళ్యాణదుర్గంరూరల్, ఫిబ్రవరి 12: శ్రీరామిరెడ్డి తాగునీటి పథకం కార్మికులు మళ్లీ సమ్మె బాట పట్టారు. ముస్సిపాల్టీ పరిధిలోని శ్రీరామ్‌రెడ్డి పంపుహౌస్ ఎదుట సోమవారం నిరసనకు దిగారు. వీరికి సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబుళు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి నెలలో తమ సమస్యలు పరిష్కరించాలంటూ సమ్మె బాట పట్టగా ఎంపీ రంగయ్య వారంలోపు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారన్నారు. అయితే దాదాపు 20 రోజులైనా సమస్యల గురించి పట్టించుకోకపోవడంతో సమ్మెలోకి దిగాల్సి వచ్చిందన్నారు. నాలుగు నెలలుగా జీతాలు ఇవ్వకపోతే కుటుంబాలను ఎలా పోషించుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు. గత నెల 22న మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్‌కుమార్, వైస్‌చైర్మన్ ఫణీంద్ర తదితరులు వచ్చి బలవంతంగా ఓటర్లు ఆన్‌చేసి వెళ్లారని ఆరోపించారు. తమ సమస్యలను పరిష్కరించని పక్షంలో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు.



పోలింగ్ కేంద్రాల్లో అన్ని సౌకర్యాలు కల్పించాలి

జిల్లా కలెక్టర్ గౌతమి
రాయదుర్గంలో స్ట్రాంగ్ రూం పరిశీలన
గుమ్మఘట్టలో పోలింగ్ కేంద్రం తనిఖీ


ఈవీఎంల స్ట్రాంగ్‌రూమ్‌ను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్ గౌతమి

రాయదుర్గం, ఫిబ్రవరి 12: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని కలెక్టర్ గౌతమి అధికారులను ఆదేశించారు. మండలంలో సోమవారం ఆమె విస్తృతంగా పర్యటించారు. పట్టణంలోని మార్కెట్‌యార్డులో స్ట్రాంగ్‌రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రం కోసం గోడౌన్, ఉర్దూ స్కూల్‌ను పరిశీలించారు. అనంతరం పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన 190, 191, 192 పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు-2024 సన్నద్ధతలో భాగంగా రాయదుర్గం నియోజక వర్గానికి సంబంధిత మార్కెట్‌యార్డ్‌లో ఏర్పాటు చేయనున్న స్ట్రాంగ్ రూమ్, డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించామన్నారు. ఒకే స్థానంలో 4, 5 మల్టిపుల్ పోలింగ్ కేంద్రాలు ఉంటే ఆయా పోలింగ్ కేంద్రాల్లో అన్ని రకాల ప్రాథమిక సౌకర్యాలు కల్పించాలన్నారు. పోలింగ్ రోజు ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు ఎలాంటి ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. దివ్యాంగుల కోసం ర్యాంప్, అన్ని కేంద్రాల్లో వెలుతురు కోసం లైటింగ్, ఫ్యాన్లు, ఫర్నిచర్, తాగునీరు, మరుగుదొడ్లు అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలను రిటర్నింగ్ అధికారులు, ఏఆర్వోలు తనిఖీ చేసి అన్ని వసతులు ఉన్నాయా లేదా అనేది పరిశీలన చేసి ఏర్పాట్లు చేస్తున్నట్లు వివరించారు. ఎన్నికలకు సంబంధించి జిల్లాలో 8 నియోజకవర్గాలకు రిసెప్షన్ కేంద్రం అనంతపురంలోని జేఎన్‌టీయూ లో ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ కేంద్రం కూడా అక్కడే ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో 2,213 పోలింగ్ కేంద్రాల ఏర్పాటు చేశామని, కొత్తగా 23 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశామని, ఇప్పుడు కంటిన్యూషన్ ఆప్షేషన్ కింద ఏదైనా పోలింగ్ స్టేషన్‌లో 1500 మంది ఓటర్లు దాటితే అదనంగా పోలింగ్ స్టేషన్ ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదిస్తామన్నారు. మార్కెట్‌యార్డులో ఏర్పాటు చేసే డిస్ట్రిబ్యూషన్ కేంద్రం వద్ద ఈవీఎం రాండమైజేషన్, పార్కింగ్ ఏర్పాట్లు చేయాలన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాణిసుస్మిత, డీఎస్పీ శ్రీనివాసులు, తహసీల్దార్ చిట్టిబాబు, వివిధ శాఖల అధికారులు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

వేపరాళ్ల గ్రామం వద్ద ఇసుక రీచ్ తనిఖీ

మండలంలోని వేపరాళ్ల గ్రామం వద్ద ఇసుక రీచ్‌ను జిల్లా కలెక్టర్ గౌతమి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంజీటీ నామ్స్ ప్రకారం అన్ని జిల్లాల్లో రీచ్‌లను తనిఖీ చేసి రిపోర్ట్ అందించాలని ప్రభుత్వం కలెక్టర్లను ఆదేశించిందన్నారు. జిల్లాలో ఎనిమిది కొత్త ఇసుక రీచ్‌లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు పంపించామని, మంజూరైతే ఇసుక కొరత ఉండదన్నారు. మండలంలో రూ.60 లక్షల అభివృద్ధి పనులు జరుగుతున్నట్లు వెల్లడించారు. ఇసుకకు అదనంగా డబ్బులు వసూలు చేయకుండా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఆర్డీఓ రాణిసుస్మిత, డీఎస్పీ శ్రీనివాసులు, తహశీల్దార్ చిట్టిబాబు పాల్గొన్నారు.

గుమ్మఘట్ట: మండలంలోని 75 వీరాపురం, గుమ్మఘట్ట గ్రామాలలోని పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను సోమవారం జిల్లా కలెక్టర్ గౌతమి పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాల గదులను పోలింగ్ కేంద్రాలను తనిఖీ చేసి మౌలిక వసతులపై ఆరా తీశారు. అనంతరం మండలంలోని పోలింగ్ కేంద్రాల తనిఖీ అధికారిగా గుమ్మఘట్ట ఎంఈఓ-2 రామచంద్రను నియమించి మండలంలోని పోలింగ్ కేంద్రాలను పరిశీలించాల్సిందిగా ఆదేశించారు.

టీడీపీతోనే గ్రామాల అభివృద్ధి: ఉన్నం


కరపత్రాలు పంపిణీ చేస్తున్న ఉన్నం హనుమంతరాయచౌదరి

కళ్యాణదుర్గం, ఫిబ్రవరి 12: గ్రామాలన్నీ అభివృద్ధి చెందాలంటే టీడీపీతోనే సాధ్యమవుతుందని టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయచౌదరి అన్నారు. సోమవారం కంబదూరు మండల పరిధిలోని జక్కిరెడ్డిపల్లి, కొత్తపల్లిలో బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. చీరలు కూడా పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉన్నం హనుమంతరాయచౌదరి కోడలు ఉన్నం వరలక్ష్మీ, టీడీపీ నాయకులు గాజుల శ్రీరాములు, ఆవుల తిప్పేస్వామి, తలారి యర్రిస్వామి, దండా వెంకటేశులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ ఆత్మహత్య

ఉరవకొండ, ఫిబ్రవరి 12: పట్టణంలోని అంబేడ్కర్ నగర్‌కు చెందిన ఆర్ఎంపీ లక్ష్మీనారాయణ(48) సోమవారం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. గత కొంత కాలంగా ఈయన ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉండేవాడు. దీంతో మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకున్నాడు. స్థానికులు గమనించి అతడిని ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు పరీక్షించి మృతి చెందినట్లు నిర్ధారించారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు, కుమారుడు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకున్నారు.

పని చేతకాకపోతే వెళ్లిపోండి

- మండల మీట్‌లో ట్రాన్స్‌కో ఏఈపై ఎంపీపీ ఆగ్రహం


ట్రాన్స్‌కో ఏఈపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ఎంపీపీ ఉమాదేవి

యాడికి, ఫిబ్రవరి 12: తాగునీటి సరఫరా సమయంలో కూడా కరెంట్ సరఫరా చేయలేరా మీకు పని చేతకాకపోతే ట్రాన్స్‌ఫర్ చేయించుకొని వెళ్లండి అంటూ ట్రాన్స్‌కో ఏఈ రాజారావుపై ఎంపీపీ ఉమాదేవి ఆగ్రహం వ్యక్తం చేశారు. సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలోని సమావేశ భవనంలో ఎంపీపీ ఉమాదేవి అధ్యక్షతన మండల సమావేశం నిర్వహించారు. వివిధశాఖల అధికారులు వారి ప్రగతి నివేదికలు చదివి వినిపించారు. ట్రాన్స్‌కో ఏఈ రాజారావు మాట్లాడే సమయంలో ఎంపీపీ ఉమాదేవి కరెంట్ కోతలపై నిలదీశారు. యాడికిలో కరెంట్ కోతలు చాలా ఎక్కువగా ఉన్నాయని తెలిపారు. ప్రజలకు తాగునీటి సరఫరా చేసే సమయంలో కూడా కరెంట్ సరఫరా చేయకపోతే ఎలా అని ఆమె ప్రశ్నించారు. మీ నిర్వాకం వల్ల ప్రజలు తాగునీటికి ఇబ్బందులు పడుతున్నారన్నారు. దీనికి ఏఈ మాట్లాడుతూ నేను ఇక్కడి నుంచి ట్రాన్స్‌ఫర్ అయ్యానని, ప్రస్తుతం ఇన్‌చార్జ్‌గానే చేస్తున్నానని చెప్పి అక్కడి నుంచి నిష్క్రమించారు. సమావేశంలో ఎంపీడీఓ సావిత్రి, ఈఓపీఆర్డీ వెంకటేష్, ఎంఈఓ కాశప్ప, వైద్యుడు శ్రీరాంకుమార్, ఏఓ మహబూబ్‌బాషా, ఏపీఎం చంద్రశేఖర్, ఏపీఓ రమేష్, పలువురు ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆర్‌బీకేల ద్వారా కందిని కొనుగోలు చేస్తాం

రాయదుర్గం, ఫిబ్రవరి 12: రైతుభరోసా కేంద్రాల ద్వారా కందిపంటను దశల వారీగా కొనుగోలు చేస్తామని ఏడీఏ లక్ష్మానాయక్ పేర్కొన్నారు. పట్టణంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్-2023లో సాగుచేసిన కందిరైతుల నుండి ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా మద్దతు ధరతో కొనుగోలు చేస్తుందన్నారు. రబీ-2023 ఈ పంట నమోదు కార్యక్రమం ఈనెల 15న ముగుస్తుందని తెలిపారు. రైతులకు అవసరమైన పురుగుమందులను, జింక్, జిప్సం రైతుభరోసా కేంద్రాల ద్వారా అందిస్తామన్నారు. రైతులు ముందస్తుగా తమ పేర్లను రైతుభరోసా కేంద్రంలో నమోదు చేసుకోవాలన్నారు. మార్చి నెలలో పీఎం కిసాన్ 16వ విడత నిధులు మంజూరు చేయనున్నట్లు వెల్లడించారు. రైతులకు టార్పాలిన్‌లు, బిందుసేద్యం పరికరాలు, సబ్సిడీలు అందించాలని వ్యవసాయ సలహామండలి సభ్యులు కోరారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి, వ్యవసాయ సలహా మండలి సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

జాతీయ సమైక్యత శిబిరానికి విద్యార్థిని ఎంపిక

ఉరవకొండ, ఫిబ్రవరి 12: పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన విద్యార్థి శిరీష జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైంది. ఈ నెల 20 నుంచి 26 తేదీ వరకూ కర్ణాటక రాష్ట్రం బెళగావి జిల్లా ఖానాపూర్‌లో జరిగే పోటీల్లో పాల్గొంటుందని ప్రిన్సిపాల్ రామకృష్ణ తెలిపారు. ఇప్పటికే ఈ విద్యార్థిని రాష్ట్ర, జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొని ప్రతిభ కనబరిచిందన్నారు.

వైసీపీ నుంచి టీడీపీలో చేరిక

కూడేరు, ఫిబ్రవరి 12: మండలంలోని కొర్రకోడు గ్రామానికి చెందిన పలువురు వైసీపీ నాయకులు టీడీపీలో చేరారు. జిల్లా కేంద్రంలో సోమవారం పయ్యావుల శ్రీనివాసుల సమక్షంలో బోయ సూరి, వడ్డే ధనుంజయ్య, కోతి విజయ్, కోతి శంకర్ , కోయిల. ధనుంజయ్య తదితరులు పార్టీలో చేరారు.

తొండపాడులో టెంకాయల వేలం

గుత్తిరూరల్, ఫిబ్రవరి 12: మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన బొలికొండ రంగనాథ స్వామి దేవాలయంలో సోమవారం టెంకాయల వేలం పాటను ఆలయం ఈవో దేవాదాసు, ఇన్‌స్పెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ నెల 18 నుంచి 26 వరకు 9 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు కడప జిల్లా ప్రొద్దుటూరుకి చెందిన సరస్వతి రూ. 4.22 లక్షలకు వేలం పాడింది. ఫిబ్రవరి 27 నుంచి ఏడాది పాటు టెంకాలు అమ్ముకోవడానికి నిర్వహించిన వేలాన్ని కడప జిల్లా ప్రొద్దుటూరుకి చెందిన నవీన్ రూ. 5.78 లక్షలకు సొంతం చేసుకున్నారు.

బీటెక్ ఫలితాలు విడుదల

అనంతపురం సెంట్రల్, జనవరి 12: జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన బీటెక్ పరీక్షల ఫలితాలను సోమవారం విడుదల చేసినట్లు డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యుయేషన్ ప్రొఫెసర్ కేశవరెడ్డి, సీఈ ప్రొఫెసర్ చంద్రమోహన్‌రెడ్డి తెలిపారు. ద్వితీయ సంవత్సరం ప్రథమ, ద్వితీయ సెమిస్టర్(ఆర్15,19)తోపాటు ద్వితీయ సెమిస్టర్(ఆర్20) సప్లిమెంటరీ ఫలితాలను విడుదల చేసినట్లు తెలిపారు. ద్వితీయ సంవత్సరం ప్రథమ, ద్వితీయ సెమిస్టర్ (ఆర్15) లాస్ట్ ఛాన్స్ సప్లిమెంటరీ ఫలితాలు విడుదల చేశామన్నారు. విద్యార్థులు వారి ఫలితాల కోసం www.jntua.ac.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించారు.

బాధ్యతలు చేపట్టిన ఏఆర్ ఏఎస్పీ

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 12: జిల్లా ఏఆర్ విభాగం నూతన అదనపు ఎస్పీగా లక్ష్మీనారాయణరెడ్డి బాధ్యతలు చేపట్టారు. 1992 బ్యాచ్‌కు చెందిన ఈయన వివిధ హోదాలలో అనంతపురం, చిత్తూరు, కర్నూలు, తిరుపతి జిల్లాల్లో పనిచేశారు. అనంతరం జిల్లా ఎస్పీ అన్బురాజన్‌ను ఆయన చాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.

అభివృద్ధి కావాలంటే టీడీపీని గెలిపించండి

పెద్దవడుగూరు, ఫిబ్రవరి12: అభివృద్ధి కావాలంటే టీడీపీకి ఓటువేసి గెలిపించాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ జేసీ అస్మిత్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని కాశేపల్లి గ్రామంలో సోమవారం జేసీ అస్మిత్‌రెడ్డి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా ఇంటింటికి తిరిగి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే మరోసారి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఆయన వెంట టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కేశవరెడ్డి, మండల కన్వీనర్ కొండూరు కేశవరెడ్డి, నాగేశ్వరరెడ్డి, ప్రసాద్‌యాదవ్, రమేష్‌యాదవ్, ముత్యాలొరెడ్డి ఉన్నారు.


వెంకటాంపల్లిలో భవిష్యత్తుకు గ్యారెంటీ

యల్లనూరు, ఫిబ్రవరి12: మండలంలోని వెంకటాంపల్లి గ్రామంలో సోమవారం టీడీపీ నాయకురాలు బండారు శ్రావణి బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ప్రజల యోగక్షేమాలు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం టీడీపీ ప్రవేశ పెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి శూన్యమన్నారు. రాష్ట్రం అభివృద్ధి టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడుతోనే సాధ్యమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు కోడిమూర్తి మోహన్‌నాయుడు, జనార్దన్‌రెడ్డి, బొప్పేపల్లి రవీంద్రారెడ్డి, వెన్నపూసపల్లె భైరవ, కార్యకర్తలు పాల్గొన్నారు.

స్కేటింగ్ రేంజర్స్‌కు ఘనస్వాగతం

యాడికి, ఫిబ్రవరి12: వరల్డ్ రికార్డు నమోదు కోసం స్కేటింగ్ రేంజర్స్ చేస్తున్న మారథాన్‌కు సోమవారం రాయల చెరువులో ఘనస్వాగతం లభించింది. విశాలాక్షి ఖాదీ సేవా సంస్థ అధ్యక్షుడు నారాయణస్వామి, యాడికి మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షుడు తిరంపురం నీలకంఠ, అంగన్‌వాడీ వర్కర్స్ పార్వతి, పలువురు విద్యార్థులు స్కేటింగ్ రేంజర్స్‌కు ఘనస్వాగతం పలికారు. తాడిపత్రికి చెందిన తరుణ్‌కుమార్, యోగేంద్ర, ఐసాక్, శ్రీరాం, భార్గవ్, పృథ్వీ, రాంచరణ్‌లు వరల్డ్ రికార్డు నమోదు కోసం 750కిలోమీటర్లు రోడ్డు స్కేటింగ్ మారథాన్‌లో పాల్గొన్నారు. తాడిపత్రి నుంచి ప్రారంభమైన వారి స్కేటింగ్ రాయలచెరువు మీదుగా వెళ్లింది.

అప్పుల బాధతో చేనేత కార్మికుడి ఆత్మహత్య


రామాంజనేయులు (ఫైల్)

ధర్మవరం, ఫిబ్రవరి 12: పట్టణంలోని కేతిరెడ్డి కాలనీకి చెందిన చేనేత కార్మికుడు నీలూరి రామాంజనేయులు (50) అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడు. సోమవారం తెల్లవారుజామున కేతిరెడ్డికాలనీ సమీపంలో రైలుకింద పడి ప్రాణం తీసుకున్నాడు. హిందూపురం రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఎర్రిస్వామి, స్థానికులు తెలిపిన వివరాల మేరకు... రామాంజనేయులు రెండు మగ్గాలు ఏర్పాటుచేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటుండేవాడు. ఇతడికి భార్య సరోజమ్మ, ముగ్గురు కుమారులు కిరణ్‌కుమార్, పృథ్వీకుమార్, భవానీప్రసాద్ ఉన్నారు. వీరందరికీ వివాహాలు అయ్యాయి. నేసిన చీరకు గిట్టుబాటు ధర లభించక రామాంజనేయులు నష్టపోయాడు. ఈ నేపథ్యంలో ముడిసరుకులు, కుటుంబ అవసరాల కోసం రూ.3.50 లక్షలదాకా అప్పులు చేశాడు. వాటిని తీర్చే మార్గం కనిపించక ఆత్మహత్య చేసుకున్నాడు. పట్టాలపై శవాన్ని రైల్వే కీమన్ గమనించి, హిందూపురం రైల్వే పోలీసులకు సమాచారం అందించాడు. హిందూపురం రైల్వే హెడ్‌కానిస్టేబుల్ ఎర్రిస్వామి ఘటనా స్థలాన్ని పరిశీలించి, మృతుడి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని ధర్మవరం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

పేపర్ బ్యాలెట్ వైపే ప్రజలు మొగ్గు


మాట్లాడుతున్న సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి

గుంతకల్లుటౌన్, ఫిబ్రవరి 12: పార్లమెంట్, శాసనసభ ఎన్నికలలో పేపర్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికే ప్రజలు మొగ్గు చూపుతున్నారని పలు రాజకీయ పార్టీల నాయకులు పేర్కొన్నారు. స్థానిక అంజుమన్‌వీధిలోని ఏపీ గవర్నమెంట్ పెన్షనర్స్ కార్యాలయంలో సోమవారం జేవీవీ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధుల ఎంపికలో పేపర్ బ్యాలెట్, ఈవీఎంలు.. ఓటర్ ఎటువైపు అనే అంశంపై చర్చ జరిగింది. జేవీవీ రాష్ట్ర కార్యదర్శి హరిప్రసాద్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమానికి సీపీఐ, సీపీఎం, కాంగ్రెస్, జైభీమ్, ఆమ్ ఆద్మీపార్టీ, నారాలోకేశ్ ఫౌండేషన్, బీజేపీ, వైసీపీ, జనసేన, పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల్లో ఈవీఎంలు ఉపయోగించడం ద్వారా ట్యాంపర్ చేయడానికి అవకాశం ఉంటుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి దౌల్తాపురం ప్రభాకర్, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్రస్వామి, జేవీవీ రాష్ట్ర అధ్యక్షుడు గంగరాజు, సీపీఎం నాయకులు బీ శ్రీనివాసులు, దాసరి శ్రీనివాసులు, వైసీపీ కౌన్సిలర్ సుధాకర్, నారా లోకేశ్ ఫౌండేషన్ అధ్యక్షుడు అశోక్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు పాల్గొన్నారు.



ఉచిత విద్యావకాశాలు

ఇంటర్‌పాస్ స్టూడెంట్స్‌కి Goverment colleges లో B.Sc (Nursing).B.Sc (MLT),BPT(ఫిజియోథెరపీ)GNM (Nursing) DMLT (బ్లడ్ టెస్ట్ కోర్సు) నందు అడ్మిషన్లు జరుగుచున్నవి. ఫ్రీ ఎడ్యుకేషన్ మరియు కాలేజీలోనే హాస్టల్ వసతి కలదు.సంప్ర: జి.మురళి,అనంతపురం.సెల్ : 9030661651
AJA- 176959

బంగారం కొనబడును



మీ బంగారం, వెండి, డైమండ్స్ బ్యాంక్స్, ఫైనాన్స్‌లో తాకట్టులో వున్నవి మా డబ్బుతో విడిపించి కొనబడును. స్పాట్ క్యాష్, షిఫ్టింగ్ చేయబడును.(రిటైర్డు పోలీస్ డిపార్టుమెంట్) గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ. సంప్ర: 7382114647
AJA- 176957

వంట మనిషి కావలెను

అల్ట్రాటెక్ పరిశ్రమలోని అన్నపూర్ణ క్యాంటీన్ నందు పనిచేయుటకు వంట మాస్టర్ కావలెను ఆకర్షనీయమైన జీతం కలదు సంప్ర: Cell:7661959684,7997596699.
AJA-176958

ఆంధ్రజ్యోతి క్లాసిఫైడ్స్
చిన్న ప్రకటన పెద్ద స్పందన

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.
మేనేజర్ - ఏడివిటి

మా భూమిని కాజేయాలని చూస్తున్నారు

వైసీపీ నాయకుల నుంచి ప్రాణహాని: రామునాయక్

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 12: తాను కొనుగోలు చేసిన భూమిని కబ్జా చేసేందుకు తాడిమర్రికి చెందిన ఓ వైసీపీ నాయకుడు, అతడి అనుచరుడు ప్రయత్నాలు చేస్తున్నారని రామునాయక్ ఆరోపించారు. వారి నుంచి తనకు ప్రాణహాని ఉందని వాపోయారు. సోమవారం అనంతపురం నుంచి బైక్‌లో మిత్రుడు నరేష్‌తో కలిసి తాడిమర్రికి వెళ్తుండగా ఉప్పరపల్లి క్రాస్ సమీపంలో ఆటో ఢీకొంది. గాయపడిన రామునాయక్, నరేష్‌ను ప్రభుత్వాసుపత్రికి తరలించారు. రామునాయక్ మీడియాతో మాట్లాడుతూ... తాడిమర్రి మండలం నిడిగల్లు గ్రామానికి చెందిన తాను 2021 డిసెంబరులో రూ.29 లక్షలు పెట్టి ఊరి సమీపంలోని 3.84 ఎకరాలు కొనుగోలు చేశానన్నారు. అనంతపురం నగర శివారులోని శిల్పా లేపాక్షి టౌన్‌షిప్‌లో



చికిత్స పొందుతున్న రామునాయక్

నివాసం ఉంటున్నానన్నారు. ఆ భూమిని కబ్జా చేయడానికి వైసీపీ నాయకుడు, అతడి అనుచరుడు రెవెన్యూ అధికారులను అడ్డం పెట్టుకుని ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. పంచాయతీలు చేయడానికి పలుసార్లు పిలిచారన్నారు. ఆ భూమిని లాక్కోవడానికి మూడు రోజుల నుంచి పోలీసులతో సైతం ఒత్తిడి పెట్టి పంచాయితీకి పిలుపిస్తున్నారన్నారు. పోలీసులు ఫోన్ చేసి, తన వద్ద ఉన్న డాక్యుమెంట్లు తీసుకురావాలని చెప్పారన్నారు. సోమవారం ఎవరో పోలీసు సిబ్బంది వరుసగా ఫోన్ చేస్తే.. టీవీ టవర్ వద్ద వెళ్తున్నానని చెప్పానన్నారు. అనంతపురం వెళ్లి జిరాక్స్ తీసుకుని ఉప్పరపల్లి క్రాస్ సమీపంలో వెళ్తుండగా ఒక ఆటో ఢీ కొందనీ, దీంతో కళ్లు తిరిగి పడిపోయాయన్నారు. సమీపంలో మరో ఆటో ఉండటంతో హత్యాయత్నమేనని అనుమానం వ్యక్తం చేశారు. ఆదివారం తాములేని సమయంలో పొలం వద్దకు వెళ్లిన వైసీపీ నాయకుడి అనుచరుడు 'కంచె తీసేస్తామనీ, ఎవరైనా వస్తే నరుకుతామని' హెచ్చరించినట్లు తెలిసిందన్నారు. వారి నుంచి ప్రాణహాని ఉందని... రక్షణ కల్పించాలని రామునాయక్ కోరాడు.

ప్రజల గొంతెండుతున్నా పట్టించుకోరా..?: సీపీఎం

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 12: నగరంలో పదిరోజులుగా తాగునీటి సమస్య వల్ల ప్రజల గొంతెండుతున్నా పాలకులు, అధికారులు పట్టించుకోరా..? అంటూ సీపీఎం నగర కార్యదర్శి రామిరెడ్డి మండిపడ్డారు. సోమవారం సీపీఎం నగర కమిటీ ఆధ్వర్యంలో నగరపాలకసంస్థ కార్యాలయం ముందు కుండలు పగులగొట్టి నిరసన వ్యక్తం చేశారు. రామిరెడ్డి మాట్లాడుతూ... నగరంలో నివసిస్తున్న ప్రజానీకానికి మంచినీటి సమస్య తీవ్రంగా ఉన్నా అధికారులు, పాలకుల్లో చలనం లేకపోవడం దౌర్భాగ్యకరమన్నారు. కూడేరు మండలం ముద్దలాపురం గ్రామం సమీపంలో కొరకోళ్ల డ్యామ్ వద్ద నీటి పంపింగ్ మోటార్లు చెడిపోయి ఆరు నెలలు గడుస్తున్నా వాటిని బాగు చేయించలేని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, డీఈ చంద్రశేఖర్‌ను సస్పెండ్ చేయాలని



నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద సీపీఎం నాయకుల నిరసన

డిమాండ్ చేశారు. దాహం వేసినపుడు బావి తవ్విన చందంగా అధికారుల తీరు ఉందని, ఇది మంచి పద్ధతి కాదని అన్నారు. గతంలో మున్సిపల్ కార్మికులు సమ్మె చేసినపుడు ప్రైవేట్ ట్రాక్టర్లు, జేసీబీలను పెట్టి చెత్త తొలగించిన పాలకులు, అధికారులు ఇపుడు మాత్రం మంచినీటి ట్యాంకర్లు ఎందుకు ఏర్పాటు చేయడం లేదని ప్రశ్నించారు. నగర జనాభాకు కేవలం ఐదు ట్యాంకర్లతో మంచినీటి సరఫరా చేస్తున్నామని నగరపాలక అధికారులు చెబుతుండడం సిగ్గుచేటని విమర్శించారు. కార్యక్రమంలో సీపీఎం నగర కార్యదర్శివర్గ సభ్యులు ముస్కిన్, ప్రకాష్, వలి, జీవ, ఎన్టీఆర్ శీన, రాజు, నూరుల్లా, ఫక్ళ, మోహన, ఇస్మాయిల్ పాల్గొన్నారు.

రౌడీషీటర్ హత్య

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 12: ఎప్పుడో సునామీ సమయంలో ఇవ్వాల్సిన కూలీ డబ్బు విషయంలో నగరంలోని ఓ రౌడీషీటర్ హత్యకు గురయ్యాడు. నగరంలోని వెంకటేశ్వర ఐటీఐ కళాశాల ఎదురుగా సోమవారం ఉదయం 11.30 గంటల సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. భవానీనగర్ సమీపంలోని లింగమయ్య కొట్టాలకు చెందిన రౌడీషీటర్ జిలాన్‌బాషా(35) అలియాస్ కుక్కల జిలాన్‌కు వివాహం కాలేదు. తల్లిదండ్రులు లేరు. అక్క ఇంట్లో ఉంటున్నాడు. డ్రైవర్‌గా పనిచేసే జిలాన్ రాణినగర్‌కు చెందిన ప్రసాద్‌కు స్నేహితుడు. ఐచర్ డ్రైవర్‌గా ఉండే ప్రసాద్ గతంలో సునామీ వచ్చిన సమయంలో తమిళనాడు రాష్ట్రం పాండిశ్చేరిలో జరిగిన జరిగే పనులకు కొంతమందిని తీసుకెళ్లాడు. వారిలో జిలాన్‌బాషా ఒకడు. ఆ సమయంలో పనులు చేయించుకున్న వ్యక్తి కూలీలకు, డ్రైవర్లకు సరిగా డబ్బు చెల్లించలేదు. దీంతో బాధ్యత తీసుకున్న ప్రసాద్ ఆ డబ్బు ఇవ్వాలంటూ జిలాన్‌బాషా తరచూ అడిగేవాడు. సోమవారం ప్రసాద్, నరేష్ బస్టాండ్ నుంచి గుత్తిరోడ్డుకు వెళ్లే సింధూరబార్‌లో మద్యం సేవించారు. బయటకు వస్తుండగా జిలాన్‌బాషా, భవానీనగర్‌కు చెందిన చంద్రశేఖర్ వారికి ఎదురయ్యారు. డబ్బుల విషయమై జిలాన్‌బాషా ప్రసాద్‌ను నిలదీయడంతో ఇద్దరి మధ్య వాదన పెరిగింది. నరేష్ తన సమీప బంధువులకు ఫోన్ చేశాడు. దీంతో రాణినగర్‌కు చెందిన యల్లప్ప, ప్రతాప్, సువర్ణ అక్కడికి రావడంతో ప్రసాద్ దాడికి దిగాడు. జిలాన్‌బాషా, చంద్రశేఖర్‌లపై అందరూ కలిసి దాడి చేశారు. బలమైన రాయితో జిలాన్‌బాషా తలపై బాదడంతో అక్కడికక్కడే చనిపోయాడు. దీంతో వారందరూ పరారయ్యారు. చంద్రశేఖర్ వారి నుంచి తప్పించుకున్నాడు. హత్య జరిగిందని తెలియడంతో వన్‌టౌన్ సీఐ రెడ్డప్ప సిబ్బందితో కలిసి సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. అక్క నసీమా ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. ఇప్పటికే పోలీసులు ప్రసాద్, నరేష్, ప్రతాప్, సువర్ణలను అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. యల్లప్ప కోసం గాలిస్తున్నట్లు తెలిసింది.

చికిత్స పొందుతూ యువకుడి మృతి

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 12: రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఓ యువకుడు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందాడు. రాప్తాడు మండల పరిధిలోని కళాకారుల కాలనీకి చెందిన డుంగావత్ డేవిడ్‌నాయక్ ఈనెల 10వ తేదీన రాత్రి తన స్నేహితుడి పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్నాడు. తిరిగి బైక్‌లో ఇంటికి వెళ్తూ గుత్తిరోడ్డు కెనాల్ బ్రిడ్జి వద్ద అదుపు తప్పి కిందపడ్డాడు. దీంతో తీవ్ర గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం ప్రభుత్వాసుపత్రిలో చేర్పించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతిచెందాడు. త్రీటౌన్ పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు.

ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గార్లదిన్నె, ఫిబ్రవరి 12 : మండలంలోని కొప్పలకొండకు చెందిన తేజ్‌కుమార్ గ్రామ పరివాహక ప్రాంతం నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తుండగా ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ గౌస్ సోమవారం తెలిపారు. ఎవరైనా ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు.

రోడ్డుకు అడ్డంగా ఆసరా సభ



చిన్మయ్‌నగర్‌లో రోడ్డుకు అడ్డంగా ఏర్పాటు చేసిన ఆసరా సభ

రాప్తాడు, ఫిబ్రవరి 12: మండలంలోని ప్రసన్నాయపల్లి పంచాయతీ పరిధిలోని చిన్మయ్‌నగర్‌లో సోమవారం నడి రోడ్డుపై ఆసరా సభ నిర్వహించారు. 4వ విడత ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరవ్వడంతో చిన్మయ్ నగర్‌లోని వాటర్‌ట్యాంకు వద్ద రోడ్డుకు అడ్డంగా బహిరంగసభ ఏర్పాటు చేశారు. మధ్యాహ్నం మూడు గంటలకు ప్రారంభమయ్యే సమావేశానికి ఉదయం 8 గంటలకే షామియానాలు ఏర్పాటు చేసి దారిబంద్ చేశారు. ప్రధాన రహదారి బంద్ చేయడంతో వాహనదారులు, పాఠశాల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను జయప్రదం చేయండి

అనంతపురం కల్చరల్, ఫిబ్రవరి 12: మొదటిరోడ్డు కాశీవిశ్వేశ్వర కోదండ రామాలయంలో మార్చి 1 నుంచి 11వ తేదీ వరకు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి(ఈఓ) సాకే రమేష్‌బాబు వెల్లడించారు. సోమవారం ఆలయ ఆవరణలో బహ్మోత్సవాల పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ అనువంశీకుడు హోసూరు రామసుబ్రహ్మణ్యం, ధర్మకర్తల మండలి సభ్యులు వెంకటస్వామి, సురేష్‌బాబు, అశ్వత్తమ్మ, అర్చకులు నరసింహశాస్త్రి, కిశోర్, జి.కిశోర్ పాల్గొన్నారు.

నాప్కాబ్ ఎన్నికల్లో అర్బన్ చైర్మన్ మద్దతుదారుల విజయం

అనంతపురం క్లాక్‌టవర్, ఫిబ్రవరి 12: నేషనల్ కో-ఆపరేటివ్ ఆఫ్ అర్బన్ బ్యాంకు అండ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్ ఎన్నికల్లో అర్బన్ బ్యాంకు చైర్మన్ జేఎల్ మురళీధర్ మద్దతు తెలిపిన ప్యానెల్ విజయం సాధించింది. సోమవారం ఢిల్లీలో నిర్వహించిన నాప్కాబ్ పాలకవర్గం ఎన్నికల్లో మద్దతు హెచ్‌కె పాటిల్, జ్యోతీంద్రభాయ్ మెహతా ప్యానెల్ విజయం సాధించిందని అర్బన్ బ్యాంకు చైర్మన్ జేఎల్ మురళీధర్ తెలిపారు. ఈ ఎన్నికల్లో చైర్మన్‌తోపాటు డైరెక్టర్ రమేష్ సుంకర ఓటు వినియోగించుకున్నారు.

ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శికి అభినందన

రాప్తాడు: ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శిగా 10వసారి ఏకగ్రీవంగా ఎన్నికైన రాప్తాడు ఉన్నత పాఠశాల హెచ్ నరసింహులును పాఠశాల ఉపాధ్యాయులు సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కేశవయ్య, లక్ష్మన్న, గోపాల్‌రెడ్డి, కేశవమూర్తి, రాజగోపాల్‌రెడ్డి, నరసింహులు పాల్గొన్నారు.

పాల సేకరణదారులు లైసెన్స్‌లు తీసుకోవాలి

అనంతపురం అర్బన్, ఫిబ్రవరి 12 : ప్రభుత్వం అమలు చేసిన ఏపీ పాల సేకరణ, పాల రక్షిత ప్రమాణాల అమలు చట్టం (మిల్క్ యాక్టు) మేరకు జిల్లాలోని పాల సేకరణదారులు తప్పని సరిగా లైసెన్స్ తీసుకోవాలని పశుసంవర్థక శాఖ జేడీ సుబ్రహ్మణ్యం, డీడీ రమేష్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాలలో ఉండే కొవ్వు, కొవ్వుకాని పదార్థాల ఆధారంగా పాల ధర నిర్ణయించడం జరుగు తుందన్నారు. పాల అనలైజర్ యంత్రం ద్వారా పరీక్షించి పాల ధరను నిర్ణయించడం జరుగుతోందన్నారు. ఇందులో ఎలాంటి మోసాలకు తావు లేకుండా రైతులకు తగిన ధర నిర్ణయించేలా పాల సేకరణ దారులు పాల అనలైజర్ యంత్రానికి లైసెన్స్ తప్పని సరిగా తీసుకో వాలన్నారు. లైసెన్స్ కోసం రూ.1000 చెల్లించాలన్నారు. అలాగే మిషన్ కాలిబ్రేషన్ కోసం రూ.500 చెల్లించాలన్నారు. ఈ లైసెన్స్‌ను ప్రతి ఏడాది రెన్యూవల్ చేసుకోవాలన్నారు. లైసెన్స్ తీసుకోకపోతే మిల్క్ ఇన్‌స్పెక్టర్ అనలైజర్‌ను స్వాధీనం చేసుకుంటారన్నారు. లైసెన్స్ లేకుం డా పాల సేకరణ చేస్తే తొలి విడతలో రూ.50వేలు జరిమానా విధిస్తా మన్నారు. అదే తప్పు రెండో సారి చేస్తే రూ.లక్ష జరిమానాతో పాటు ఆరు నెలలు జైలు శిక్ష విధించడం జరుగుతుందన్నారు. స్థానిక రైతు భరోసా కేంద్రం లేదా వెటర్నరీ ఆస్పత్రిలో సంప్రదించి లైసెన్స్‌లు పొందాలన్నారు.

దళిత సర్పంచ్‌కు చెక్ పవర్ ఇవ్వాలి



ఆందోళన చేస్తున్న దళిత సంఘాల నేతలు

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 12: బుక్కరాయసముద్రం సర్పంచ్ పార్వతికి కేవలం రాజకీయ ఉద్దేశంతో వైసీపీ నేత ఆలూరు రమణారెడ్డి చెక్ పవర్ రద్దు చేయించారని, వెంటనే దాన్ని పునరుద్ధరించేలా చర్యలు తీసుకోవాలని దళిత సంఘం నేతలు డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద వారు నిరసన చేపట్టారు. నియోజకవర్గంలో దళిత ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మావతి, వారి కుటుంబ సభ్యులతో నియోజకవర్గంలో ఎస్సీలకు రక్షణ లేకుండా పోయిందని వాపోయారు. గ్రామ పంచాయతీలో పెత్తనం కోసమే దళిత సర్పంచ్‌పై వేధింపులకు పాల్పడుతున్నారన్నారు. త్వరలోనే ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు చేసిన దౌర్జన్యాలు, అన్యాయాలపై ఆందోళన చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నేతలు చిన్న అంజినేయులు, ఎంఆర్‌పీఎస్ జిల్లా నాయకులు చంద్ర, బండారు రామాంజినేయులు, నాగేష్, నారాయణ, మోహన్, వీరా, వెంకట్రాముడు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై సర్పంచ్ ఫిర్యాదు



డీపీఓకు వినతి పత్రం ఇస్తున్న సర్పంచ్ తిరుపాలు, వార్డు సభ్యులు

రాప్తాడు, ఫిబ్రవరి 12: గ్రామ పంచాయతీలో చేసిన అభివృద్ధి పనులకు బిల్లులు పెట్టమంటే .... బిల్లులు పెట్టను ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకోపో అని రాప్తాడు గ్రామ పంచాయతీ కార్యదర్శి పెద్ద శ్రీనివాసులు ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని రాప్తాడు సర్పంచ్ సాకే తిరుపాలు, వార్డు సభ్యులు వాపోయారు. దీనిపై అనంతపురంలో డీపీఓ ప్రభాకరరావుకు సోమవారం ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు చంద్రకళ, నారాయణమ్మ, రేణుక, మాదవీలత, సుభాషిణీ, రమాదేవి పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి హాకీ పోటీల్లో తృతీయ స్థానం

అనంతపురం క్లాక్‌టవర్, ఫిబ్రవరి 12 : శ్రీకాకుళంలో సోమవారం నిర్వహించిన 14 ఏపీ రాష్ట్రస్థాయి జూనియర్ బాలికల హాకీ చాంపియన్‌షిప్ పోటీల్లో జిల్లా బాలికల జట్టుకు మూడో స్థానంలో నిలిచినట్లు హాకీ అనంతపురం జిల్లా కార్యదర్శి అనీల్‌కుమార్ తెలిపారు. విజేతలతో పాటు కోచ్‌లు దేవకి, అఖిలకు జిల్లా సంఘం అభినందనలు తెలిపింది.

ఆర్థిక సాయం అందజేత

అనంతపురం క్లాక్‌టవర్, ఫిబ్రవరి 12: గుండె జబ్బుతో బాధ పడుతున్న ఒడ్డుపల్లి గ్రామానికి చెందిన లిఖితకు ఏడీసీసీ బ్యాంకు ఎంప్లాయీస్ యూనియన్ అండగా నిలిచింది. సోమవారం స్థానిక సుభాష్‌రోడ్డులోని ఏడీసీసీ బ్యాంకు ప్రధాన శాఖలో ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో చిన్నారి లిఖితకు రూ.36 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఏడీసీసీ బ్యాంకు ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు భరత్, భాస్కర్ రెడ్డి పాల్గొన్నారు.

నేడు బీకేఎస్‌లో శంఖారావం



బీకేఎస్‌లో మాట్లాడుతున్న ఆలం, కేశవరెడ్డి, రామలింగారెడ్డి

బుక్కరాయసముద్రం, ఫిబ్రవరి 12: సీఎం జగన్‌రెడ్డి, వైసీపీ నాయకుల అరాచకాలపై నారాలోకేష్ చేపట్టిన శంఖారావానికి మద్దతుగా బుక్కరాయసముద్రంలో మంగళవారం ర్యాలీ, బహిరంగసభను నిర్వహిస్తున్నట్లు ద్విసభ్యకమిటీ సభ్యులు ఆలం నరసానాయుడు, ముంటిమడుగు కేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ రామలింగారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం ఆ సభా వేదిక పనులను పరిశీలించిన వారు మాట్లాడారు. మంగళవారం సాయంత్రం నాలుగు గంటలకు స్థానిక ఆర్టీసీ బస్టాండ్ వద్ద నుంచి ర్యాలీ, అనంతరం పెద్దమ్మ గుడి సర్కిల్ వద్ద బహిరంగసభ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. టీడీపీ నేతలు కన్వీనర్ అశోక్, లక్ష్మినారాయణ, కేశన్న పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

చెన్నేకొత్తపల్లి, ఫిబ్రవరి 12: రోడ్డు ప్రమాదాల్లో మరణించిన వారి కుటుంబ సభ్యులను, అనారోగ్యాలతో బాధపడుతున్న వారిని టీడీపీ సీనియర్ నాయకుడు ఎల్ నారాయణచౌదరి సోమవారం పరామర్శించారు. ఈ మేరకు ఆయన మండలంలోని మేడాపురం, ప్యాదిండి, దామాజిపల్లి, ఎన్ఎస్‌గేటు గ్రామాల్లో పర్యటించారు. రోడ్డు ప్రమాదాల్లో మరణించిన హోంగార్డు నాగప్ప (మేడాపురం), ఆవుల కోనప్ప (దామాజిపల్లి), అనారోగ్యాలతో మరణించిన వడ్డేశ్రీరాములు (దామాజిపల్లి), నాగభూషణ (దామాజిపల్లి), కుటుంబ సభ్యులను, అనారోగ్యంలో బాధపడుతున్న అంజినప్ప (మేడాపురం), తలారి నరసింహులు (ప్యాదిండి), రోడ్డు ప్రమాదంలో గాయపడ్డ గంగన్న (ఎన్ఎస్ గేటు) లను ఆయన పరామర్శించారు. తలారి నరసింహులుకు రూ.15 వేలు, మిగిలిన ఒక్కో కుటుంబానికి రూ. 10 వేల చొప్పున పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు తరఫున ఆయన ఆర్థిక సాయం అందజేశారు. ఆయన వెంట టీడీపీ నాయకులు దండుఓబులేసు, కన్వీనర్ ముత్యాల్‌రెడ్డి, అంకే అమరేంద్ర, ఎజ్జే శంకర్, ముత్యాలప్ప, మాడెం సూర్యనారాయణరెడ్డి, పసల పెద్దవెంకటరాముడు, లద్దు లక్ష్మయ్య, వెంకటేష్, జయరామిరెడ్డి, అంజి, నరసింహులు, హరినాథరెడ్డి, గేటు కిష్టప్ప, గేటు నాగరాజు ఉన్నారు.

కులాల మధ్య చిచ్చు పెడుతున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న టీడీపీ కన్వీనర్ శ్రీనివాసులు, తదితరులు

ఆత్మకూరు ఫిబ్రవరి 12: ఓటమి భయంతో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి కులాల మధ్య చిచ్చుపెట్టి రాజకీయం పబ్బం గడుపుతున్నారని టీడీపీ మండల కన్వీనర్ శ్రీనివాసులు విమర్శించారు. సోమవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. వడ్డుపల్లి గ్రామంలో పరిటాల రవీంద్ర మెమోరియల్ ట్రస్టు వాటర్ ప్లాంటు ఏర్పాటు చేస్తే వైసీపీ నాయకులు పైశాచికంగా ఆ ప్లాంటును పడగొట్టి గుడికట్టాలని భూమిపూజ చేయడం బాధాకరమన్నారు. ప్రజలకు కనీసం తాగునీటి సరఫరా చేయకుండా వైసీపీ నాయకులు అడ్డుకున్నారని ధ్వజమెత్తారు.ఈ కార్యక్రమంలో ఎస్టీసెల్ పార్లమెంట్ ఉపాధ్యక్షుడు వెంకటేసులు, బీసీ సెల్ నాయకులు అక్కులన్న, గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మయ్య పాల్గొన్నారు.

చిరంజీవికి భవానీ రవికుమార్ శుభాకాంక్షలు



అనంతపురం ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 12: పద్మవిభూషణ్ అవార్డు అందుకున్న సినీహీరో మెగాస్టార్ చిరంజీవిని రాష్ట్ర చిరంజీవి యువత అధ్యక్షుడు భవానీ రవికుమార్ కలిసి శుభాకాంలు తెలిపారు. సోమవారం హైదరాబాదులోని చిరంజీవి బ్లడ్ బ్యాంకులో నిర్వహించిన మెగా అభిమానుల అభినందన సభకు హాజరైన భవానీ రవికుమార్ చిరంజీవిని కలిశారు.

ప్రాక్టికల్స్‌కు 242 మంది గైర్హాజరు

అనంతపురం విద్య : ఇంటర్మీడియట్‌కు సోమవారం మొత్తం 242 మంది విద్యార్థులు గైర్హాజరైనట్లు ఇంటర్ పరీక్షల కమిటీ కన్వీనర్ వెంకటరమణ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం ప్రాక్టికల్స్‌కు జనరల్ విద్యార్థులు 3130 మందికిగాను 3069 మంది, ఒకేషనల్ విద్యార్థులు 1,392 మందికి గాను 1,277 మంది,మధ్యాహ్నం ప్రాక్టికల్స్‌కు జనరల్ విద్యార్థులు 2784 మందికిగా 2742, ఒకేషనల్ విద్యార్థులు 697 మందికి గాను 673 మంది హాజరయ్యారని తెలిపారు.

ఘనంగా మాఘమాస సోమవారం పూజలు



శింగనమల, ఫిబ్రవరి 12: మండలంలోని శివాలయాల్లో మొదటి మాఘమాస సోమవారం పూజలను ఘనంగా నిర్వహించారు. స్థానిక చిన్నకాలువ శివాలయం, చిన్నజలాలపురం దొనరామేశ్వరస్వామికి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారిని ప్రత్యేక అలంకరణ చేశారు.

దొన రామేశ్వరస్వామి →

భక్తిశ్రద్ధలతో విగ్రహాల ప్రతిష్ఠ



మారెమ్మ, సేవాలాల్ విగ్రహాలు

రామగిరి, ఫిబ్రవరి 12: మండలంలోని ఆర్‌కొత్తపల్లి గ్రామంలో సోమవారం తెల్లవారుజామున మారెమ్మ దేవి, గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ విగ్రహాలను భక్తిశ్రద్ధలతో ప్రతిష్ఠించారు. ఆర్‌కొత్తపల్లి తండాకు చెందిన గిరిజనులు, గ్రామస్థులు సహకారంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం సాయంత్రం విగ్రహాలను ఊరేగించారు. తెల్లవారుజామున 4.30 గంటల నుంచి విగ్రహాల ప్రతిష్ఠ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.

'జిల్లా స్పందన'కు 289 ఫిర్యాదులు

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 12: స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూభవన్‌లో జాయింట్ కలెక్టరు కేతన్‌గార్గ్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన జిల్లాస్థాయి స్పందనకు 289 ఫిర్యాదులు వచ్చాయి. కార్యక్రమంలో జడ్పీచైర్‌పర్సన్ షైఖోమ్ నిదియా, నగరపాలక కమిషనర్ మేఘస్వరూప్, డిప్యూటీ కలెక్టర్లు ఆనంద్, నీలమయ్య పాల్గొన్నారు.

భూమిని ఆక్రమించారు

చెన్నేకొత్తపల్లి: వారసత్వంగా సంక్రమించిన తమ భూమిని ఆక్రమించారని మండలంలోని కనుముక్కల గ్రామానికి చెందిన తలారి మారెక్క సోమవారం తహసీల్దార్ హమీద్‌బాషాకు ఫిర్యాదు చేశారు. గ్రామ రెవెన్యూ పొలం పరిధిలో సర్వే నెంబరు 231-4లో 1.82 ఎకరాలు భూమి తనపేరిట ఉందని, అందులో సాగు కూడా చేసుకుంటున్నామని అన్నారు. అయితే అదే గ్రామంలోని ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు అక్రమంగా పట్టాదారు పాసు పుస్తకాలు పొందారన్నారు. చివరికి ఆ భూమిని కూడా అమ్ముకోవడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. ఈ భూమికి సంబంధించి కోర్టులో వివాదం నడుస్తోందని, విచారించి న్యాయం చేయాలని తహసీల్దార్‌ను కోరారు.

వెంకయ్యనాయుడి సన్మానసభకు రాయల్ మురళి



అనంతపురం అర్బన్ : ఇటీవల పద్మ విభూషణ్ అవార్డు అందుకున్న భారత మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడును హైదరాబాదులోని హైటెక్ సిటి మాదాపురలో ఓ ప్రైవేట్ కన్వన్షన్ హాల్‌లో సోమవారం సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ రాయల్ మురళి వెంకయ్య నాయుడుకి శుభాకాంక్షలు తెలిపారు.

'టీచ్' టూల్ శిక్షణ వాయిదా వేయండి

అనంతపురం విద్య, ఫిబ్రవరి 12: ఉపాధ్యాయులకు ఇచ్చే టీచ్ టూల్ శిక్షణను వాయిదా వేయాలని పలు ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఏపీటీఎఫ్ రాష్ట్రకార్యదర్శి నరసింహులు, ఇతర సంఘాల నాయకులు సోమవారం ఏడీ క్రిష్ణయ్యకు వినతి పత్రం ఇచ్చారు. తొమ్మిది రోజుల పాటు నిర్వహించే ఈ శిక్షణకు హెచ్ఎంలతో పాటు, స్కూల్ అసిస్టెంట్లు, ఎస్‌జీటీలు, సీఆర్పీలు పాల్గొనాల్సి ఉందన్నారు. ఒక వైపు 10వ తరగతి పరీక్షల సమీపిస్తున్న సమయంలో వాళ్లు ఈ శిక్షణకు హాజరైతే... అనంత సంకల్పం కార్యక్రమానికి సైతం దూరమవుతారన్నారు. కార్యక్రమంలో ఆసంఘం జిల్లా ప్రధానకార్యదర్శి సిరాజుద్దీన్, ఇతర నేతలు సతీష్, రవికుమార్, శ్రీనివాసులు, రామ్మోహన్, రామాంజినేయులు, నస్రుల్లాహ్ పాల్గొన్నారు. అలాగే ఈ శిక్షణను వాయిదా వేయాలని ఏపీ గిరిజన ఉపాధ్యాయ సంఘం జిల్లా ప్రధానకార్యదర్శి రవీంద్ర ఒక ప్రకటనలో కోరారు. 10 పరీక్షలు పూర్తయ్యే వరకూ ఈ ట్రైనింగ్‌ను వాయిదా వేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజినేయులు కోరారు.

కౌంటింగ్ కేంద్రాల్లో అన్నీ పక్కాగా ఉండాలి : జేసీ

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 12: రాబోయే సాధారణ ఎన్నికల శాసనసభ, పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించి నిబంధనల మేరకు అన్ని ఏర్పాట్లు పక్కాగా ఉండాలని జాయింట్ కలెక్టరు కేతన్‌గార్గ్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి జేఎన్‌టీయులోని కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూమ్స్‌లను పరిశీలించారు. ఆయన వెంట ఆర్‌అండ్‌బీ ఎస్ఈ, ఓబులరెడ్డి, తహసీల్దార్ శివరామిరెడ్డి, ఈఆర్ఓ శిరీషా, ఉరవకొండ, అనంతపురం సర్వేయర్లు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో అన్ని కులాలు నిర్వీర్యం

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 12: రాష్ట్రంలోని అన్ని కులాలను అన్ని రంగాల్లో నిర్వీర్యం చేసిన ఘనత వైసీపీదేనని పీఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీరాములు మండిపడ్డారు. సోమవారం ఆర్‌అండ్‌బీ అతిథి గృహంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, విద్యార్థి సంఘాల నాయకులతో నిర్వహించిన సమా వేశంలో రిటైర్డ్ జడ్జి కిష్టప్ప హాజరై ప్రజాచైతన్య సభ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ...ఈ నెల 29న పీఆర్ఎస్ ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజాచైతన్య సభ ప్రతి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ తమ గళం వినిపించి రాష్ట్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని సూచించారు.

అంతర్రాష్ట్ర పార్థి గ్యాంగ్ పట్టివేత

8 మంది అరెస్ట్, రూ.3.50 లక్షల నగదు, రెండు లారీలు స్వాధీనం

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 12: ఆంధ్ర, కర్ణాటక, మహారాష్ట్రల్లో పెట్రోల్ బంకుల్లో రాబరీలకు పాల్పడుతున్న అంతర్రాష్ట్ర పార్థి గ్యాంగ్‌ను అనంతపురం సీసీఎస్ పోలీసులు పట్టుకున్నారు. పార్థి గ్యాంగ్ సభ్యులు ఐదుగురు కాగా, రిసీవర్లతో కలిపి మొత్తం ఎనిమిది మందిని అరెస్ట్ చేశారు. వారి నుంచి రూ.3.5 లక్షల నగదు, 12చక్రాల రెండు లారీలు, రెండు చేతిపంపులు, 100మీటర్ల పైపు, ఖాళీగా ఉన్న 50 డీజిల్ క్యాన్లు స్వాధీనం చేసుకున్నారు. సోమవారం పోలీస్ కాన్ఫరెన్స్ హాల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ అన్బురాజన్ అరెస్ట్ వివరాలను వెల్లడించారు.

నిందితులు వీరే : మహారాష్ట్ర రాష్ట్రం ఉస్మానాబాద్ జిల్లా వసి తాలూకా రనర్ బావి గ్రామానికి చెందిన శివ అప్ప పవర్. ఇతను అత్యంత కీలకం. గతంలో శివకాశిలో టపాసుల ఫ్యాక్టరీలో కూలిపనిచేసేవాడు. (4వ నిందితుడికి అన్న), బాలాజీ దత్తాత్రినాయక్ (వృత్తిరీత్యా డ్రైవర్), అదే రాష్ట్రం వసి తాలూకా కంకర్ వాడి గ్రామానికి చెందిన బాబానందు షిండే(ఇతనూ శివకాశిలోని టపాసుల దుకాణంలో పనిచేసేవాడు. 4వ నిందితుడి చెల్లెలిని పెళ్లి చేసుకున్నాడు), ఉస్మానాబాద్‌లోని టెర్న కాలేజ్‌కు చెందిన మాదేవ్ సురేశ్ పవర్ (ఇతను టపాసుల ఫ్యాక్టరీలో పనిచేసేవాడు), ఉస్మానాబాద్ జిల్లా కల్లం తాలూకా ఉమ్ర గ్రామానికి చెందిన అశోక్ ధర్మ జాదేవ్ (ఇతను డ్రైవర్) పార్థిగ్యాంగ్ సభ్యులు. రిసీవర్లుగా అనంతపురం జిల్లాలోని యాడికి మం డలం వేములపాడుకు చెందిన గడ్డం గాంగేశ్వర, గడ్డం నాగేష్, కడవకల్లు జగదీష్‌ను అరెస్ట్ చేశారు.

సులువుగా డబ్బు సంపాదించాలని...

ముఠాలోని సభ్యులందరూ ఒకే ప్రాంతానికి చెందిన వారు. ఎక్కువగా సమీప బంధువులైన వారు కూలీ పనులు, డ్రైవర్ వృత్తితో వచ్చే సంపాదనతో తృప్తి పడకుండా సులువుగా డబ్బు సంపాదించాలనే దురాశతో నేరాలకు ఒడిగట్టారు. శివారు ప్రాంతాల్లోని పెట్రోల్ బంకులు, టైర్ల స్టాక్ గోడౌన్‌ను టార్గెట్ చేస్తారు. నెల లేదా 20 రోజులకని బాడుగకు మాట్లాడుకుని 12 టైర్ల లారీలను రెండింటిని ఉస్మానాబాద్ ప్రాంతంలో అద్దెకు తీసుకున్నారు. రాబరీలు, దొంగతనాలు చేసేందుకు మహారాష్ట్రతో పాటు కర్ణాటక, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లోకి వచ్చారు.

ఈ ముఠా సభ్యులు వ్యూహాత్మకంగా పథకం ప్రకారం రాబరీలు, దొంగతనాలకు పాల్పడ్డారు. పెట్రోల్ బంకులకు వంద లేదా 200 అడుగుల దూరంలో లారీలను ఉంచి, అర్ధరాత్రి 12.30 గంటలు-2 గంటల మధ్యలో పెట్రోల్ బంకు వద్దకు చేరుకుంటారు. ఇబ్బంది గాఢనిద్రలో ఉన్న సమయంలో దొంగతనాలకు పాల్పడతారు. బంకులో నేలకింద అమర్చిన డీజిల్ ట్యాంక్ లాక్ పగలకొట్టి, వెంట తెచ్చుకున్న పైపును ఆ ట్యాంకులో వదిలి చేతిపంపుల ద్వారా డీజిల్ లాగేసి క్యాన్లు నింపుకుంటారు. ఇలా ఒక్కో పెట్రోల్ బంకులో 2 వేల లీటర్ల వరకు సులువుగా తోడేసుకుని పరారవుతారు. ఆ డీజిల్‌ను హైవేలలో లూజు విక్రయాలు సాగిస్తున్న వారికి, సుదూర ప్రాంతాలకు వెళ్లే ఇతర రాష్ట్రాల లారీల డ్రైవర్లకు విక్రయిస్తారు. కొన్ని చోట్ల పెట్రోల్‌బంకు సిబ్బందిని చంపుతామని బెదిరించి వారి నుంచి నగదును ఎత్తుకెళ్లారు. ఈ ఘటనలతో రాబరీలు, దొంగతనాలతో ఎస్పీ ఆదేశాల మేరకు నిఘా ఉంచారు. సీసీఎస్ సీఐలు ఇస్మాయిల్, జనార్దన్, సిబ్బంది రంజిత్, బాలకృష్ణ, దాస్, ఆసిఫ్, యాసర్, మనోహర్ బృందంగా ఏర్పడి సోమవారం ఎస్కేయూనివర్శిటీ సమీపంలోని శివారు ప్రాంతంలో ఈ గ్యాంగ్‌ను పట్టుకున్నారు.

అంబేడ్కర్ గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి

ఆలిండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుప్రసాద్

అనంతపురం ప్రెస్‌క్లబ్, ఫిబ్రవరి 12: రాష్ట్రంలో అన్ని అంబేడ్కర్ గురుకులాల్లో ఏళ్లుగా పట్టిపీడిస్తున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆలిండియా ఎస్సీ, ఎస్టీ ఐక్యవేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మధుప్రసాద్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం ఆ ఐక్యవేదిక ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ఆమరణ నిరాహార దీక్ష చేపట్టారు. మధుప్రసాద్ మాట్లాడుతూ.. రాష్ట్రంలోని అంబేడ్కర్ గురుకుల పాఠశాలల్లో ఏజెన్సీల కింద పనిచేస్తున్న వర్కర్లను ప్రభుత్వం కేటాయించిన జీతాలు, డ్యూటీకి కావాల్సిన పరికరాలు, వీకాఫ్ ఇవ్వని ఏజెన్సీలను రద్దు చేయాలన్నారు. వెంటనే అలాంటి వర్కర్లను ఆప్కాస్‌లోకి చేర్చి ఏజెన్సీ యాజమాన్యాలపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. అదే విధంగా అంబేడ్కర్ బాలికల గురుకుల పాఠశాలలో మగ వర్కర్లను తొలగించకుండా నిర్లక్ష్యం చేస్తున్న డీసీఓ, ప్రిన్సిపాళ్లపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ దీక్షలో ఆ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ శాంతకుమార్, జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీకృష్ణ, మాదిగ మహాశక్తి రాష్ట్ర అధ్యక్షుడు కేపీ నారాయణస్వామి, ఎమ్మార్పీఎస్ నాయకులు జయరామ్, కుళ్లాయప్ప, నాగేంద్ర, వెంకటేష్, రామాంజి, వర్కర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఆమరణ దీక్ష చేపట్టిన రాష్ట్ర, జిల్లా నాయకులు

లాయర్.. కానిస్టేబుల్ గొడవ

అనంతపురం క్రైం, ఫిబ్రవరి 12: జిల్లా కోర్టులో తాడిపత్రి కోర్టు కానిస్టేబుల్ మనోహర్‌రెడ్డి, ఓ లాయర్ గొడవపడ్డారు. ఓ కేసు విచారణ సందర్భంగా కాని స్టేబుల్ మనోహర్‌రెడ్డి, న్యాయవాది దామోదర్ మధ్య సోమవారం వాగ్వాదం చోటుచేసుకుంది. ఇద్దరూ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు విశ్వనాథరెడ్డి వద్దకు వెళ్లారు. ఆయన సర్దిచెప్పే ప్రయత్నం చేయగా... 'మీ లాయర్ నన్ను తిట్టారు' అని కానిస్టేబుల్ ఆరోపించారు. ఇదే సమయంలో అక్కడున్న కొందరు న్యాయవాదులు గతంలోనూ కానిస్టేబుల్ వ్యవహారం సరిగా లేదని బార్ అసోసియేషన్ దృష్టికి తీసుకొచ్చారు. కోర్టు డ్యూటీ వద్దు అని మొత్తుకుంటున్నా తనకు అదే డ్యూటీ వేస్తున్నారని, ఎవరికైనా కంప్లైంట్ చేసుకోండని కానిస్టేబుల్ మనోహర్‌రెడ్డి మండిపడ్డాడు. 'కొడతారా..? కొట్టండి' అని న్యాయవాదులతో అన్నారు. అందరూ కల్పించుకోవడంతో ఈ వివాదం అక్కడితో ముగిసింది.

అభ్యంతరాలుంటే తెలపండి

అనంతపురం టౌన్, ఫిబ్రవరి 12: రెవెన్యూశాఖ పరిశీలన అనంతరం జిల్లాలో ఇంటిపట్టాలకు అర్హులైన జర్నలిస్టుల జాబితాను ప్రకటించామని డీపీఆర్ఓ గురుస్వామిశెట్టి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ జాబితాలో ఏమైనా అభ్యంతరాలుంటే ఆయా మండలాల తహసీల్దార్లకు తెలియజేసి నివృత్తి చేసుకోవాలని ఆయన సూచించారు.

రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ వెంటనే అందించాలి

కణేకల్లు, ఫిబ్రవరి 12: ఖరీఫ్, రబీలో పంటలు సాగు చేసి నష్టపోయిన రైతులకు వెంటనే ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని అఖిల భారత సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ ఇందిరాదేవికి వినతిపత్రం అందించారు. ఆ సంఘం నాయకులు నాగరాజు మాట్లాడుతూ రైతులు బ్యాంకులలో తీసుకున్న రుణాలన్నింటిని రద్దు చేసి నూతన రుణాలను అందించాలన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా రోజుకు రూ. 500 కూలీ ఇవ్వాలని కోరారు. కౌలురైతులతో పాటు వ్యవసాయకూలీలకు రుణసౌకర్యం కల్పించాలని, వ్యవసాయ పంపుసెట్లకు మీటర్ల బిగింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు.



ర్యాలీ నిర్వహిస్తున్న రైతుకూలీ సంఘం నాయకులు

విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ తప్పనిసరి

గుంతకల్లుటౌన్, ఫిబ్రవరి 12: విద్యార్థులకు ఇంటర్న్‌షిప్ తప్పనిసరి అని శ్రీ శంకరానందగిరి స్వామి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ గోపాల్ పేర్కొన్నారు. స్థానిక కళాశాలలో సోమవారం ఇంటర్న్‌షిప్‌లో భాగంగా వైవావోస్ కార్యక్రమాన్ని ప్రిన్సిపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇది తమ కళాశాలతో పాటు గుత్తి, పామిడికి చెందిన డిగ్రీ కళాశాలల్లో మూడో సంవత్సరం చదువుతున్న బీఏ, బీకాం, బీకాం జనరల్, బీకాం కంప్యూటర్స్, బీబీఏ చదివే విద్యార్థులకు ఉపయోగపడుతుందన్నారు. విద్యార్థులు సమర్పించే ప్రాజెక్ట్ రిపోర్ట్ ఆధారంగా మూల్యాంకనం నిర్వహిస్తామన్నారు. డిగ్రీ మూడో సంవత్సరం చదివే విద్యార్థులకు సెమిస్టర్ ఇంటర్న్‌షిప్ తప్పనిసరి అని దీని వల్ల విద్యార్థులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. కార్యక్రమంలో కళాశాల ఇంటర్న్‌షిప్ నోడల్ అధికారి డాక్టర్ వరప్రసాద్, ప్రజా సంబంధాల అధికారి బీ క్రిష్ణయ్య, గుత్తి శ్రీ సాయి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, అధ్యాపకులు వెంకటరమణ, రాకేష్, రఘు తదితరులు పాల్గొన్నారు.

ది గుత్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్
గుత్తి హెచ్‌ఓ, 8-876-ఎటిపి మెయిన్ రోడ్, గుత్తి -515 401, అనంతపురం (జిల్లా)

అనుబంధం-4 (రూల్ 8(1))

స్థిరాస్తుల కొరకు స్వాధీనతా ప్రకటన

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ గుత్తి కో ఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్ అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు సదరు ప్రకటన స్వీకరణ తేది నుండి 60 రోజుల్లోగా దిగువ ఇచ్చిన రుణ మొత్తమును తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన రుణగ్రహీతలను కోరుతూ డిమాండ్ ప్రకటనను జారీ చేశారు.

క్ర. సం.	రుణం నం	రుణగ్రహీత పేరు	ఆస్తి షెడ్యూలు	డిమాండ్ ప్రకటన 13(2) తేది	బకాయి మొత్తం, చార్జీలు అదనం
1.	HCL-133	శ్రీ ఎన్.జయచంద్ర తండ్రి సుబ్బరామయ్య, తుకపల్లి, గుత్తి-515401	సరిహద్దులు : తూర్పు: ప్లాట్ నం.56, పడమర: ప్లాట్ నం.54, ఉత్తరం: రోడ్, దక్షిణం: వెంకటరంగా రెడ్డికి చెందిన ఖాళీ స్థలం. ఈస్ట్-వెస్ట్: 33 అడుగులు లేదా 10.01 మీటర్లు, నార్త్- సౌత్: 40 అడుగులు లేదా 12.14 మీటర్లు.ప్లింత్ ఏరియా: 146.66 చ.గజాలు లేదా 1320 చ.అ.లు.. సర్వే నెం. 294/ఏ1, 294/బీ మరియు 294/సీ.	30-11-2023	12.02.2024 నాటికి రూ. 23,98,385/- చార్జీలు అదనం
2.	HCL-202	శ్రీమతి డి. అన్నపూర్ణ భర్త డి. రాజశేఖర్, 1-654/సి, మోడల్ స్కూల్ దగ్గర, గుత్తి 515401	సరిహద్దులు : తూర్పు: 30 అడుగుల రోడ్డు పడమర: శ్రీరాములుకు సంబంధించిన ఖాళీ స్థలం. ఉత్తరం: ప్లాట్ నెం.130, దక్షిణం: ప్లాట్ నెం.129, స్థలం విస్తీర్ణం: 1. ఈస్ట్-వెస్ట్: 40 అడుగులు లేదా 12.13 మీటర్లు, నార్త్- సౌత్: 27 అడుగులు లేదా 08.20 మీటర్లు. ప్లింత్ ఏరియా: 120 చ.గజాలు లేదా 880 చ.అ.లు.. సర్వే నెం.554	30-11-2023	12.02.2024 నాటికి రూ. 14,42,475/- చార్జీలు అదనం
3.	HCL-108	శ్రీ పి.పార్థసారథి రెడ్డి తండ్రి పి.సూర్యప్రకాష్‌రెడ్డి, 8/1145, ఆర్టీసీ బస్టాండు దగ్గర, గుత్తి 515401	సరిహద్దులు : తూర్పు: ఎన్‌హెచ్-44 రోడ్డు పడమర: ప్లాట్ నెం25. ఉత్తరం: ఆర్టీసీ కాపౌండ్, దక్షిణం: యోగానందిరెడ్డికి చెందిన ఖాళీ స్థలం, స్థలం విస్తీర్ణం: ఈస్ట్-వెస్ట్: 76 అడుగులు లేదా 23.05 మీటర్లు, నార్త్- సౌత్: ఉత్తరం22 అడుగులు లేదా 6.67 మీటర్లు, పడమర: 31 అడుగులు లేదా 10.01 మీటర్లు. ప్లింత్ ఏరియా: 223.77 చ.గజాలు లేదా 1292చ.అ.లు.. సర్వే నెం.473	30.11.2023	12.02.2024 నాటికి రూ. 24,06,490/- చార్జీలు అదనం
4.	HL-3022	శ్రీమతి కె. ఫాతిమాబీ భర్త కె. సర్దార్ 3-255, కమతం వీధి, గుత్తి 515401	సరిహద్దులు: తూర్పు: రస్తా, పడమర: అల్లాబకాష్ ఇల్లు, ఉత్తరం: హుసేన్ సాబ్ ఇల్లు, దక్షిణం: డి అల్లబకాష్ ఇల్లు, స్థలం విస్తీర్ణం: ఈస్ట్-వెస్ట్ 33 అడుగుల లేదా 10.01 మీటర్లు, నార్త్-సౌత్: 18 అడుగులు లేదా 05.46 మీటర్లు. ప్లింత్ ఏరియా: 66 చ.గజాలు లేదా 954 చ.అడుగులు. సర్వే నెం.570	30.11.2023	12.02.2024 నాటికి రూ. 3,95,069/- చార్జీలు అదనం
5.	HL-3208	శ్రీ కె. సూర్యనారాయణరెడ్డి త్రండి కె. ఓబుళరెడ్డి 7-1874ఏ, మారుతీనగర్, గుత్తి 515401	సరిహద్దులు: తూర్పు: ప్రభుత్వ ఖాళీ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.189, దక్షిణం: రోడ్డు, స్థలం విస్తీర్ణం: 1. ఈస్ట్-వెస్ట్ ఉత్తరం :56.50 అడుగులు, సౌత్ : 42 అడుగులు, నార్త్-సౌత్ : తూర్పు: 21 అడుగులు, పడమర: 33 అడుగులు ప్లింత్ ఏరియా: 147.75 చ. గజాలు లేదా 13.90 చ.అడుగులు. సర్వే నెం.587/2	30.11.2023	12.02.2024 నాటికి రూ. 7,64,384/- చార్జీలు అదనం
6.	HL-3204	శ్రీ డి. రామాంజనేయులు తండ్రి డి. నరిసింహులు 7-1273, తాడిపత్రి రోడ్డు గుత్తి. 515401	సరిహద్దులు: తూర్పు: వెంకటేష్ ఇల్లు , పడమర: మారెన్నకు చెందిన ఖాళీ స్థలం, ఉత్తరం: మారెన్నకు చెందిన ఖాళీ స్థలం, దక్షిణం: రోడ్డు విస్తీర్ణం: ఈస్ట్-వెస్ట్ 20 1/4 అడుగులు లేదా 06.14 మీటర్లు, నార్త్-సౌత్: 33 అడుగులు లేదా 10.01 మీటర్లు. ప్లింత్ ఏరియా: 75.16 చ.గజాలు లేదా 676.5 చ.అడుగులు. సర్వే నెం. 574	30.11.2023	12.02.2024 నాటికి రూ. 10,59,969/- చార్జీలు అదనం
7.	HL-2934	శ్రీ ఏ.రామాంజినేయులు తండ్రి ఎ. సుబ్బయ్య 7/1438 జంగాల కాలనీ గుత్తి, 515 401	సరిహద్దులు: తూర్పు: సుంకన్నకు చెందిన ఇల్లు, పడమర: శ్రీరాములుకు చెందిన ఇల్లు , ఉత్తరం: జి మాధవికి చెందిన ఇల్లు , దక్షిణం: రోడ్డు స్థలం విస్తీర్ణం: ఈస్ట్-వెస్ట్ 44 1/2 అడుగుల లేదా 04.40 మీటర్లు, నార్త్-సౌత్: 37 అడుగులు లేదా 11.38 మీటర్లు. ప్లింత్ ఏరియా: 59.61 చ.గజాలు లేదా 914 చ.అడుగులు. సర్వే నెం.582/ఎ	30.11.2023	12.02.2024 నాటికి రూ. 4,16,382/- చార్జీలు అదనం
8.	HCL-92	శ్రీ జె. విజయకుమార్ తండ్రి శామ్యూల్ సత్యరాజ్, 9/150, హోరేబు చర్చి దగ్గర, గుత్తి, -515 402.	సరిహద్దులు: తూర్పు: టి. పోల్లన్నకు చెందిన ఖాళీ స్థలం, పడమర: రోడ్డు, ఉత్తరం: కమార్‌బేగంకు చెందిన ఖాళీ ఇల్లు, దక్షిణం: రోడ్డు, స్థలం విస్తీర్ణం: ఈస్ట్-వెస్ట్ 18 అడుగుల లేదా 05.46 మీటర్లు, నార్త్-సౌత్: 28 అడుగులు లేదా 08.49 మీటర్లు. ప్లింత్ ఏరియా: 56 చ.గజాలు లేదా 504 చ.అడుగులు. సర్వే నెం.206	30.11.2023	12.02.2024 నాటికి రూ. 25,15,821/- చార్జీలు అదనం
9.	BO HL-340	శ్రీ పి.వి. శ్రీనివాసులు తండ్రి పి. తిమ్మప్ప, 19/1309, సుద్ద ఫ్యాక్టరీ దగ్గర, గుత్తి ఆర్ఎస్ -515 402.	సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: తిమ్మప్పకు చెందిన ఇల్లు, ఉత్తరం: రోడ్, దక్షిణం: రవి కుమార్ ప్లాట్, స్థలం విస్తీర్ణం: ఈస్ట్-వెస్ట్ 20 అడుగుల లేదా 6-07 మీటర్లు, 2. నార్త్-సౌత్: 36 అడుగులు లేదా 10.91 మీటర్లు. ప్లింత్ ఏరియా: 640 చ.అ.లు లేదా 71.11 చ.గజాలు	30.11.2023	12.02.2024 నాటికి రూ. 7,43,762/- చార్జీలు అదనం
10	BOHL-231	శ్రీ ఎస్.పి రామప్రసాద్ తండ్రి ఎస్.పి. చౌడప్ప, 18/196, బండిమోటు వీధి, గుత్తి ఆర్ఎస్ 515 402.	సరిహద్దులు: తూర్పు: స్కూల్, పడమర: రస్తా, ఉత్తరం: సందు రస్తా, దక్షిణం: జలీల్‌సాబ్‌కు చెందిన ఖాళీ స్థలం, స్థలం విస్తీర్ణం: ఈస్ట్-వెస్ట్ 18 అడుగుల లేదా 05.46 మీటర్లు, నార్త్-సౌత్: 48 అడుగులు లేదా 14.56 మీటర్లు. ప్లింత్ ఏరియా: 96 చ. గజాలు, లేదా 477 చ.అ.లు , సర్వే నం.232/సి	30.11.2023	12.02.2024 నాటికి రూ. 4,72,887/- చార్జీలు అదనం
11	BOHL-154	శ్రీ సి.వెంకట కృష్ణ తండ్రి సి.నారాయణ, నం.7-176, ఎస్ఎస్ పల్లి, గుత్తి ఆర్ఎస్-515 402.	సరిహద్దులు: తూర్పు: రోడ్, పడమర: నారమ్మ ఇల్లు , ఉత్తరం: ఎస్ఎస్ పల్లి రోడ్, దక్షిణం: నాగవేణి మరియు శివశంకర్ ఇల్లు, స్థలం విస్తీర్ణం: ఈస్ట్-వెస్ట్ 24 అడుగుల లేదా 7.28 మీటర్లు, నార్త్-సౌత్: 87 అడుగులు లేదా 26.40 మీటర్లు. ప్లింత్ ఏరియా: 232 చ.గజాలు లేదా 1944 చ.అడుగులు.సర్వే నం.216/ఏ2.	30.11.2023	12.02.2024 నాటికి రూ. 6,30,036/- చార్జీలు అదనం
12	HCL-127	శ్రీ జి.శివశంకర్ తండ్రి జి. మస్తానప్ప 1-335, చెట్నేపల్లి గుత్తి ఆర్ఎస్ -515 402.	సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం.41 మరియు 42, పడమర: రోడ్డు, ఉత్తరం: ప్లాట్ నెం.23, దక్షిణం: ప్లాట్ నం.26, స్థలం విస్తీర్ణం: ఈస్ట్-వెస్ట్ 44 అడుగుల లేదా 13.34 మీటర్లు, నార్త్-సౌత్: 30 అడుగులు లేదా 09.01 మీటర్లు. ప్లింత్ ఏరియా: 146.66 చ.గజాలు లేదా 1320.0 చ.అడుగులు. సర్వే నం.194-బి మరియు 191/ఏ.	30.11.2023	12.02.2024 నాటికి రూ. 15,69,131/- చార్జీలు అదనం
13	HCL-117	శ్రీ ఎం. వీరసురేష్ తండ్రి ఎం. లక్ష్మీనారాయణ, 9/137, బండిమోటు స్ట్రీట్, గుత్తి, ఆర్ఎస్ 515 402	సరిహద్దులు: తూర్పు: 20 అడుగుల రోడ్డు, పడమర: ప్లాట్ నెం.7/ఏ, ఉత్తరం:18 అడుగుల రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.14/ఎ స్థలం విస్తీర్ణం: ఈస్ట్- వెస్ట్ 33 అడుగుల లేదా 10.01 మీటర్లు, నార్త్-సౌత్: 66 అడుగులు లేదా 20.03 మీటర్లు. ప్లింత్ ఏరియా: 242 చ.గజాలు, లేదా 2178 చ.అడుగులు. సర్వే నెం.191/ఏ	30.11.2023	30.11.2023 నాటికి రూ. 29,72,050/- చార్జీలు అదనం
14	OD-33	శ్రీ ఎస్.కాంతరాజు తండ్రి, ఎస్. సిద్దప్ప 12/3/921, విద్యుత్ నగర్ అనంతపురం 515001	సరిహద్దులు: తూర్పు: నరసింహారెడ్డికి చెందిన ఇల్లు, పడమర: ప్లాట్ నెం.17, ఉత్తరం: సర్వే నెం.282 స్థలం, దక్షిణం: రోడ్డు, స్థల విస్తీర్ణం: ఈస్ట్-వెస్ట్ 35.60 అడుగులు లేదా 10.85 మీటర్లు, నార్త్-సౌత్: 58.60 అడుగులు లేదా 17.86 మీటర్లు. ప్లింత్ ఏరియా: 311.11 చ. గజాలు, లేదా 2030 చ. అడుగులు, సర్వే నెం. 271/1, 278/2, 282/2సి1	30.11.2023	12.02.2024 నాటికి రూ. 20,84,335/- చార్జీలు అదనం
15	HL-3393	శ్రీ పి. గౌస్‌మొహిద్దీన్ తండ్రి పి. యాసిన్ సాబ్, 7/1-633,1, ఇందిరా నగర్, అనంతపురం - 515001	సరిహద్దులు : తూర్పు: అల్‌ఫ్రెడ్ ఖాళీ స్థలం, పడమర: సుబ్బరత్నకు చెందిన ఇల్లు, ఉత్తరం: రోడ్డు, దక్షిణం: మరియంబీకి చెందిన ఇల్లు, స్థలం విస్తీర్ణం: ఈస్ట్-వెస్ట్ 27 అడుగుల లేదా 08.19 మీటర్లు, నార్త్-సౌత్: 15.0 అడుగులు లేదా 04.55 మీటర్లు, ప్లింత్ ఏరియా: 85 చ.గజాలు లేదా 405 చ.అడుగులు. సర్వే నెం.94 మరియు95	30.11.2023	12.02.2024 నాటికి రూ. 13,29,413/- చార్జీలు అదనం
16	HL-3032	శ్రీ ఎస్.కె.బాషా ఖాద్రీ తండ్రి అబ్దుల్ లతీఫ్ 20/182, హనుమేష్ నగర్, గుంతకల్లు, 515801	సరిహద్దులు: తూర్పు: ధర్మరాజుకు చెందిన ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం: నబీషా ఖాద్రీకి చెందిన ఇల్లు, దక్షిణం: నవాజ్‌ఖాన్‌కు చెందిన ఇల్లు స్థల విస్తీర్ణం: 1. తూర్పు-పడమర 24 అడుగులు లేదా 07.31 మీటర్లు ఉత్తర-దక్షిణం: 21 అడుగులు లేదా 6.40 మీటర్లు, 2. తూర్పు -పడమర 24 అడుగులు లేదా 07.31 మీటర్లు ప్లింత్ ఏరియా: 105 చ.గజాలు లేదా 945 చ.అడుగులు. ఉత్తర-దక్షిణం: 21 అడుగులు లేదా 6.40 మీటర్లు ప్లింత్ ఏరియా 96.00 చ. గజాలు, లేదా 504 చ. అడుగులు సర్వే నెం.450/బీ	30.11.2023	12.02.2024 నాటికి రూ. 6,61,394/- చార్జీలు అదనం
17	BOHL-342	శ్రీమతి బీ.ఆర్.ఈ. మేరీ భర్త బి. ఫిలిప్స్, 6/118-డి, భాగ్యనగర్ గుంతకల్లు 515801	సరిహద్దులు: తూర్పు: ఖాళీ స్థలం, పడమర: బాబుసాబ్‌కు చెందిన ఇల్లు, ఉత్తరం: రసూల్‌బీకి చెందిన ఇల్లు దక్షిణం: రోడ్, స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 13 1/2 అడుగులు లేదా 04.05 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 30 అడుగుల లేదా 09.14 మీటర్లు, ప్లింత్ ఏరియా: 45.33 చ.గజాలు లేదా 408 చ.అడుగులు. సర్వే నెం.143/హెచ్	30.11.2023	12.02.2024 నాటికి రూ. 5,84,394/- చార్జీలు అదనం
18	HL-2587	శ్రీ ఎం. మస్తాన్ తండ్రి ఎం. హాజీపీరా 20/305, మస్తానయ్య దర్గా దగ్గర, గుంతకల్లు - 515801	సరిహద్దులు: తూర్పు: హనీఫాబీకి చెందిన ఇల్లు, పడమర:భాగీసాబ్‌కు చెందిన ఇల్లు, ఉత్తరం: మస్తాన్‌సాబ్‌కు చెందిన ఇల్లు, దక్షిణం: రోడ్. స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 18 అడుగులు లేదా 5.48 మీటర్లు, ఉత్తర-దక్షిణం: 15.0 అడుగులు లేదా 04.57 మీటర్లు, ప్లింత్ ఏరియా:30 చ.గజాలు లేదా 270 చ.అడుగులు.సర్వే నెం.476/ఏ3	30.11.2023	12.02.2024 నాటికి రూ. 4,31,127/- చార్జీలు అదనం
19	BOHL-389	శ్రీమతి ఎస్. షరీఫా బేగం, భర్త ఎస్. బాషా 9/32, హనుమేష నగర్, గుంతకల్లు 515801	సరిహద్దులు: తూర్పు: ప్రభాకర్‌కు చెందిన ఇల్లు, పడమర: అబ్దుల్ గనికి చెందిన ఇల్లు, ఉత్తరం: చంద్రశేఖర్‌కు చెందిన ఇల్లు, 6 అడుగుల రోడ్డు, దక్షిణం: 6 అడుగులరోడ్డు, స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 22 అడుగులు లేదా 06.71 మీటర్లు, ఉత్తర-దక్షిణం: 71 అడుగులు లేదా 21.655 మీటర్లు, ప్లింత్ ఏరియా: 173.55 చ.గజాలు లేదా 1562 చ.అడుగులు. సర్వే నెం.443/8-1	30.11.2023	12.02.2024 నాటికి రూ. 17,85,665/- చార్జీలు అదనం
20	HL-3112	శ్రీ డి.హనుమంతప్ప తండ్రి పెద్దమల్లప్ప, డో.నం.18/406, ఏసీఎస్ మిల్, ఏరియా బ్లాక్, గుంతకల్లు-515801	సరిహద్దులు: తూర్పు: చాకలి ఓబుళమ్మకు చెందిన ఇల్లు, పడమర: రాస్త, ఉత్తరం: చాకలి ఓబుళమ్మకు చెందిన ఇల్లు, దక్షిణం: రోడ్డు, విస్తీర్ణం: ఈస్ట్- వెస్ట్: 20 అడుగులు లేదా 06.09 మీటర్లు, నార్త్-సౌత్ : 40 అడుగులు లేదా 12.19 మీటర్లు, ప్లింత్ ఏరియా 88.88 చ.గజాలు లేదా 800 చ.మీ.లు సర్వే నం.269/ఏ-1.	30.11.2023	12.02.2024 నాటికి రూ. 9,59,839/- చార్జీలు అదనం
21	BO HL-131	శ్రీ వ.పరందామ చౌదరి తండ్రి వి.నాగప్ప, డో.నం.5-490, పాటపేట ఉరవకొండ - 515 822	సరిహద్దులు: తూర్పు: కె.నరప్పకు చెందిన ఇల్లు, పడమర: రోడ్డు, ఉత్తరం:కేబీ బసప్పకు చెందిన ఇల్లు, దక్షిణం: వి.సువర్ణమ్మకు చెందిన ఖాళీ స్థలం. విస్తీర్ణం: ఈస్ట్-వెస్ట్: 32.04 అడుగులు లేదా 09.72 మీటర్లు, నార్త్-సౌత్ : 31 అడుగులు లేదా 09.30 మీటర్లు, ప్లింత్ ఏరియా 111.6 చ.గజాలు లేదా 1004 చ.అలు, సర్వే నం.453/ఏం1.	30.11.2023	12.02.2024 నాటికి రూ. 16,65,596/- చార్జీలు అదనం
22	HL-3250	శ్రీ జి.పుల్లయ్య తండ్రి జి.నారాయణ, నం.19/12, తరిమల రోడ్డు, కల్లూరు ఆర్ఎస్- 515 774	సరిహద్దులు: తూర్పు: 10 అడుగుల రోడ్డు, పడమర: పుల్లారెడ్డికి చెందిన ఇల్లు, ఉత్తరం: ప్లాట్ నెం.5 దక్షిణం: ప్లాట్ నెం.7 విస్తీర్ణం: ఈస్ట్-వెస్ట్: 40అడుగులు లేదా 12.200 మీటర్లు, నార్త్-సౌత్ : 22 అడుగులు లేదా 6.70 మీటర్లు, ప్లింత్ ఏరియా 97.77 చ.గజాలు లేదా 880 చ.అ.లు సర్వే నం. 289/2.	30.11.2023	12.02.2024 నాటికి రూ. 7,66,993/- చార్జీలు అదనం
23	HL-3545	శ్రీ ఎం.నూర్‌బాష తండ్రి ఎం.అబ్దుల్ రావూఫ్, నం.1-/2593-ఏ, నెహ్రూనగర్, పామిడి-515 774	సరిహద్దులు: తూర్పు: రోడ్డు, పడమర: మీసీదు పట్టి ఉత్తరం: సునీతకు చెందిన ప్లాట్ దక్షిణం: నాకు చెందిన స్థలం 1. తూర్పు-పడమర: ఉత్తర దిక్కు 54 1/2 అడుగులు లేదా 16.62 మీటర్లు. 2. తూర్పు-పడమర: దక్షిణ దిక్కు 51 1/2 అడుగులు లేదా 15.70 మీటర్లు లేదా మీటర్లు. ఉత్తరం-దక్షిణం: 12 1/4 అడుగులు లేదా 03.73 మీటర్లు. ప్లింత్ ఏరియా: 72.13 చ.గజాలు లేదా 649 చ.అడుగులు, సర్వే నం.806	30.11.2023	12.02.2024 నాటికి రూ. 10,29,679/- చార్జీలు అదనం
24	HL-3371	శ్రీ పి.లక్ష్మీనారాయణ తండ్రి పి.కంబన్న, నం.5-195, కోటవీధి, పామిడి-515 775	సరిహద్దులు: తూర్పు: రోడ్, పడమర: వన్నప్పకు చెందిన ఇల్లు, ఉత్తరం: నాగరాజుకు చెందిన ఖాళీ స్థలం, దక్షిణం: సోమనాథరెడ్డికి చెందిన ఇల్లు. విస్తీర్ణం: తూర్పు-పడమర: 35 అడుగులు లేదా 146.29 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 12 అడుగులు లేదా 03.65 మీటర్లు. ప్లింత్ ఏరియా: 146.29 చ.గజాలు లేదా 1313 చ.అడుగులు, సర్వే నం.993/ఏ	30.11.2023	12.02.2024 నాటికి రూ. 12,19,721/- చార్జీలు అదనం
25	HCL-146	శ్రీమతి ఏ.సావిత్రి భర్త ఏ.గోవిందరాజులు నం.1-114, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర, పామిడి - 515 775	సరిహద్దులు: తూర్పు:ప్లాట్ నెం.35, పడమర: రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం.22, దక్షిణం: ప్లాట్ నెం.24, స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 54 అడుగులు లేదా 14.67 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 35 అడుగులు లేదా 06.100 మీటర్లు. ప్లింత్ ఏరియా: 120 చ.గజాలు లేదా 1890 చ.అడుగులు, సర్వే నం.171/2	30.11.2023	12.02.2024 నాటికి రూ. 19,23,387/- చార్జీలు అదనం
26	HL-147	శ్రీమతి ఏ.నాగవేణి భర్త ఏ.వెంకటరమణ, నం.1/114, ఆర్టీసీ బస్టాండ్ దగ్గర, పామిడి - 515 775	సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నెం. 34 పడమర: రోడ్, ఉత్తరం ప్లాట్ నెం.23, దక్షిణం: ప్లాట్ నెం.25, స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 54 అడుగులు లేదా 16.47 మీటర్లు,ఉత్తరం-దక్షిణం: 20 అడుగులు లేదా 06.100 మీటర్లు. ప్లింత్ ఏరియా: 120 చ.గజాలు లేదా 1080 చ.అడుగులు, సర్వే నం.153/బి2 మరియు152/3	30.11.2023	12.02.2024 నాటికి రూ. 18,98,280/- చార్జీలు అదనం
27	HCL-96	శ్రీ వి.ఆదిరానారయణ తండి వి.వన్నూరప్ప నం.1-2578, నెహ్రూనగర్, పామిడి - 515 775	సరిహద్దులు: తూర్పు: రోడ్, పడమర: ప్లాట్ నం.65, ఉత్తరం: ప్లాట్ నం.57, దక్షిణం: ప్లాట్ నం.55, స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 33 అడుగులు లేదా 10.065 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 26.50 అడుగులు లేదా 08.082 మీటర్లు. ప్లింత్ ఏరియా: 97 చ.గజాలు లేదా 874 చ.అడుగులు, సర్వే నం.8844/సి, 845/బి, 805, 806 మరియు 807.	30.11.2023	12.02.2024 నాటికి రూ. 7,69,030/- చార్జీలు అదనం
28	BO HCL-379	శ్రీ ఎం. రామమోహన్ తండ్రి ఎం.లాలూస్వామి, నం. 7/207/ఏ, ఎస్ఎస్ పల్లి, గుత్తి ఆర్ఎస్ - 515 402	సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.23, పడమర: ప్లాట్ నం.21, ఉత్తరం: రోడ్, దక్షిణం: రోడ్. స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 20 అడుగులు లేదా 06.06 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 54 అడుగులు లేదా 16.38 మీటర్లు. ప్లింత్ ఏరియా: 120 చ.గజాలు లేదా 430 చ.అడుగులు, సర్వే నం. 215/ఏ.	30.11.2023	12.02.2024 నాటికి రూ. 8,94,703/- చార్జీలు అదనం
29	BO HCL-183	శ్రీ కె.శ్రీనివాసులు తండ్రి కె.చెన్నప్ప, నం.19/1697/బి, సుందరయ్య కాలనీ, గుత్తి ఆర్ఎస్-515 402	సరిహద్దులు: తూర్పు: ప్లాట్ నం.67, పడమర: ప్లాట్ నం.67, ఉత్తరం: ప్లాట్ నం.92, దక్షిణం: పబ్లిక్ రోడ్ స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 16 1/2 అడుగులు లేదా 05.05 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 40 అడుగులు లేదా 1212 మీటర్లు. ప్లింత్ ఏరియా: 73.33 చ.గజాలు లేదా 660 చ.అడుగులు, సర్వే నం. 203/సి.	30.11.2023	12.02.2024 నాటికి రూ. 1,61,697/- చార్జీలు అదనం
30	BO HCL-437	శ్రీ పటాన్ షరీఫ్ ఖాన్ తండ్రి పి.యూసఫ్ ఖాన్, నం.6-4767-డి, డీఎంఎం గేట్‌రోడ్, గుంతకల్లు-515 801	సరిహద్దులు: తూర్పు:మహబూబ్ పీరాకు చెందిన ఇల్లు, పడమర: బషీర్‌కు చెందిన ఇల్లు, ఉత్తరం:షాహిద్ ఖాన్‌కుచెదిన షెడ్యూల్ సి, దక్షిణం: రోడ్, స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 15 అడుగులు లేదా 04.57 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 28 అడుగులు లేదా 08.53 మీటర్లు. ప్లింత్ ఏరియా: 46.56 చ.గజాలు లేదా 840 చ.అడుగులు.సర్వే నం. 146/బి.	30.11.2023	12.02.2024 నాటికి రూ. 5,06,051/- చార్జీలు అదనం
31	HCL-52	శ్రీ డి.రహమత్ బేగం భర్త డి.బహదూర్, నం.18-88-1, మస్తానయ్య దర్గా వీధి ఎదురుగా, గుంతకల్లు-515 801	సరిహద్దులు: తూర్పు: హాజీపీరాకు చెందిన ఖాళీ స్థలం, పడమర:డ్రైవర్ బాబకు చెందిన గుడిసె, ఉత్తరం: రోడ్, దక్షిణం: కాసీంస్వామికి చెందిన ఇల్లు. స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 15 అడుగులు లేదా 04.57 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 45 అడుగులు లేదా 13.71 మీటర్లు. ప్లింత్ ఏరియా: 75 చ.గజాలు లేదా 675 చ.అడుగులు. సర్వే నం. 176/ఏ1	30.11.2023	12.02.2024 నాటికి రూ. 7,62,619/- చార్జీలు అదనం
32	HL-2923	శ్రీమతి ఎస్.పద్మావతి భర్త ఎస్.రామక్రిష్ణ, నం6/200, ఎస్‌బీఐ దగ్గర, కల్లూరు-515 774	సరిహద్దులు:తూర్పు:ప్లాట్ నం.157 సుబ్బారెడ్డి గుడిసె, పడమర: నం.155 నల్లప్ప ఇల్లు, ఉత్తరం: నం.153 శ్రీరాములు ఇల్లు, దక్షిణం: 20 అడుగుల రోడ్, స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 20 అడుగులు లేదా 06.100 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 33 అడుగులు లేదా 10.065 మీటర్లు. ప్లింత్ ఏరియా: 73.33 చ.గజాలు లేదా 650 చ.అడుగులు.సర్వే నం. 171/2.	30.11.2023	12.02.2024 నాటికి రూ. 1,38,724/- చార్జీలు అదనం
33	HL-3183	శ్రీ సి.బాబయ్య తండ్రి రసూల్ సాబ్, నం.18-88-78, మహబూబ్‌నగర్ కాలనీ, గుంతకల్లు -515 801.	సరిహద్దులు: తూర్పు: బహిరంగ స్థలం, పడమర: ప్లాట్ లింగన్న ఇల్లు, ఉత్తరం: రోడ్, దక్షిణం: కుర్షీద్ బేగం ఖాళీ స్థలం, స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 20 అడుగులు లేదా 06.09 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 55 అడుగులు లేదా 16.75 మీటర్లు. ప్లింత్ ఏరియా: 122.22చ.గజాలు లేదా 1100 చ.అడుగులు.సర్వే నం. 473/బీ1	30.11.2023	12.02.2024 నాటికి రూ. 4,22,663/- చార్జీలు అదనం
34	HL-2924	1. శ్రీ ఎస్.మసూద్ వలి తండ్రి ఎస్.పీరా మహమ్మద్, 2.శ్రీమతి ఖాజాబీ భర్త ఎస్.మసూద్ వలి నం.8-10, ఆర్టీటీ ఆఫీస్ ఎదురుగా, కల్లూరు ఆర్ఎస్-515 774	సరిహద్దులు: తూర్పు: రోడ్, పడమర: అంజనేయస్వామి ఇనామ్, ఉత్తరం: షఫీకి చెందిన స్థలం, దక్షిణం: ప్లాట్ నెం.9, స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 39 అడుగులు లేదా 11.895 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 11 1/2 అడుగులు లేదా 03.5 మీటర్లు. ప్లింత్ ఏరియా: 48.70 చ.గజాలు లేదా 438 చ.అడుగులు.సర్వే నం. 186	30.11.2023	12.02.2024 నాటికి రూ. 1,46,613/- చార్జీలు అదనం
35	HL-3030	శ్రీమతి ఎ.సబీరా భర్త ఎ.మహబూబ్, నం1/1107, జెండా వీధి, గుత్తి-515 401	సరిహద్దులు: తూర్పు: మీరా మొయిద్దీన్‌కు చెందిన ఇల్లు, పడమర: ఫక్రుద్దీన్‌కు చెందిన ఇల్లు, ఉత్తరం: రోడ్, దక్షిణం: రోడ్. స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 6 అడుగులు లేదా 1.9 మీటర్లు, 10 అడుగులు లేదా 03.03 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 09.06 అడుగులు 2.08 మీటర్లు, మరియు 12 అడుగులు లేక 03.64 మీటర్లు, ప్లింత్ ఏరియా: 80.01 చ.గజాలు లేదా 1156 చ.అడుగులు. సర్వే నం.557/1.	30.11.2023	12.02.2024 నాటికి రూ. 2,25,113/- చార్జీలు అదనం
36	HL-3397	శ్రీ మహమ్మద్ వాజీద్ చౌదరి తండ్రి దావూద్ ఉస్సేన్, నం7/1872/ఈ8, జంగాల కాలనీ, తాడిపత్రి రోడ్, గుత్తి-515 401	సరిహద్దులు:తూర్పు:రోడ్, పడమర: ప్లాట్ నం.57, ఉత్తరం: ప్లాట్ నం.71, దక్షిణం: ప్లాట్ నం.69, స్థలం విస్తీర్ణం: తూర్పు-పడమర: 40 అడుగులు లేదా 12.02 మీటర్లు, ఉత్తరం-దక్షిణం: 33 అడుగులు 10.01 మీటర్లు, ప్లింత్ ఏరియా: 146.66 చ.గజాలు లేదా 1320 చ.అడుగులు. సర్వే నం.587/2.	30.11.2023	12.02.2024 నాటికి రూ. 11,40,519/- చార్జీలు అదనం

రుణగ్రహీత సదరు మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలమైనందున సదరు రూల్స్‌లోని రూలు 8 తో చదువబడు సరదు చట్టంలోని సెక్షన్ 13 (4) క్రింద అతనికి సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని పైన ఇందులో వివరించిన ఆస్తిని దిగువ సంతకందారు 29.01.2024న స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఎటువంటి లావాదేవీలు జరుపరాదని ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకం హెచ్చరించబడుచున్నారు మరియు సరదు ఆస్తితో జరిపే ఏ వ్యవహారమైనా తదుపరి వడ్డీ మరియు వ్యయాలతో పైన తెలిపిన మొత్తం గుత్తి కోఆపరేటివ్ టౌన్ బ్యాంక్ లిమిటెడ్, గుత్తికి చెల్లించుటకు లోబడి ఉంటాయి. ఇందు మూలముగా సాధారణ ప్రజలను హెచ్చరించడమైనది. అనంతపురం రిజిస్ట్రేషన్ జిల్లా మరియు గుత్తి సబ్‌రిజిస్ట్రేషన్ జిల్లా పామిడి/గుంతకల్లు/ఉరవకొండ పరిధిలోని గుత్తి మున్సిపాలిటీ/పామిడి గ్రామ పంచాయతీ మరియు గుంతకల్లు మున్సిపాలిటీ పరిధిలోని పైన పూర్తిగా వివరించబడినట్టి భవనం ఆస్తి యావత్తు.

తేది: 12.02.2024
ప్రదేశం: గుత్తి

అధీకృత అధికారి
ది గుత్తి కో-ఆపరేటివ్ టౌన్‌బ్యాంక్ లిమిటెడ్, గుత్తి

పట్టణ ఎస్ఐగా గౌస్‌బాషా

తాడిపత్రి టౌన్, ఫిబ్రవరి 12: తాడిపత్రి పట్టణ ఎస్ఐగా గౌస్‌బాషా సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతపురంలోని ఒకటవ పట్టణ పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న గౌస్‌బాషా బదిలీపై ఇక్కడికి వచ్చారు.

మృతదేహం లభ్యం

ఉరవకొండ, ఫిబ్రవరి 12: నియోజకవర్గంలోని జీడిపల్లి జలాశయంలో గల్లంతయిన యువకుడి మృతదేహం లభ్యమైంది. మండలంలోని కౌకుంట్ల సమీపంలో హంద్రీనీవా కాలువలో శనివారం గుంతకల్లుకు చెందిన మస్తాన్‌వలి బంధువుల ఇంటికి వచ్చి, ఈతకు వెళ్లి గల్లంతైన విషయం తెలిసిందే. పోలీసులు, రెవెన్యూ అధికారులు రెండు రోజులు గాలింపు చర్యలు చేపట్టినా మృతదేహం లభ్యం కాలేదు. సోమవారం ఉదయం జలాశయంలో మస్తాన్‌వలి మృతదేహాన్ని గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం ఉరవకొండ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

నేడు వాహనాల వేలం పాట

కళ్యాణదుర్గంరూరల్, ఫిబ్రవరి 12 : పట్టణంలోని రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రొహిబిషన్ ఎక్సైజ్ నేరాలలో పట్టుబడిన వాహనాలను వేలంపాట నిర్వహిస్తున్నట్లు రూరల్ పోలీసులు తెలిపారు. వారు తెలిపిన వివరాల మేరకు నాలుగు ద్విచక్రవాహనాలను, ఒక కారు ఉదయం 10 గంటలకు వేలం నిర్వహిస్తున్నామన్నారు.